RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 34 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మే,20, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది..

- రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,మే 19:** ఆపరేషన్ సిందూర్ వివరాల బహిర్గతం పైరాహుల్ గాంధీ మరోసారి విదేశాంగ మంత్రిపై విమర్శలు చేశారు. ఈమేరకు రాహుల్ గాంధీ జై శంకర్ మౌనం పై ప్రశ్నలు వేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను లక్ష్యంగా చేసుకొని మే 7న జరిగిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి "మన దాడి ప్రారంభంలోనే పాకిస్తాన్‌కు సమాచారం ఇవ్వడం నేరం" అని జైశంకర్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "విదేశాంగ మంత్రి జైశంకర్ నిశ్శబ్దం కేవలం సమాచారాన్ని వెల్లడించడం కాదు. అది విపత్కరం," అని తాజా ట్వీట్‌లో రాహుల్ గాంధీ రాసు కొచ్చారు. అలాగే భారత వైమానిక దళం ఈ ఆపరేషన్‌లో ఎన్ని విమానాలు కోల్పోయిందనే గత ప్రశ్నను గుర్తు చేస్తూ.. "మరోసారి అడుగుతున్నాను" పాకిస్తాన్‌కు ముందే సమాచారం తెలిసినందున మనం ఎన్ని విమానాలుకోల్పోయాము?" అని జైశంకర్‌ని ప్రశ్నించారు. ఈ ట్వీట్‌రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితంచేసిన పోస్ట్‌కు కొనసాగింపుగా వచ్చింది. ఆపరేషన్ సిందూర్ వివరాలను ప్రారంభానికి ముందే బహిర్గతం చేశారని జైశంకర్ (జైశంకర్)పై తీవ్రంగా ఆరోపిస్తూ.. ఈనెల 17 రాహుల్ ట్వీట్ చేశారు. దేశం సత్యాన్ని తెలుసుకోవాలి," అని అన్నారు. భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సైనిక దాడుల గురించి ముందస్తు హెచ్చరిక ఇచ్చిందని రాహుల్ గాంధీ వాదించారు.

### పోడుభూములను వ్యవసాయ భూములుగా మార్చేందుకే

# 'ఇందిర సౌరగిరి జలవికాసం'

- సౌర విద్యుదుత్పత్తితో ఆదాయం
- ఆదివాసుల అభివృద్దే లక్ష్యం
- 'అచ్చంపేట'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- సీఎం రేవంత్ రెడ్డి
- ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం ప్రారంభోత్సవంలో సీయం రేవంత్
- నాగర్‌కర్నూలు జిల్లాలో సీయం పర్యటన





**నాగర్‌కర్నూలు,మే,19, తెలంగాణ పత్రిక:** నల్లమల్ల నుంచి సీఎంగా మాట్లాడు తుంటే తన గుండె ఉప్పొంగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ క ర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా అ మ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ఆయన అట్టహా సంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

అనంతరం మాచారంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపై నల్లమల్ల డిక్లరేషన్‌ను, మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ డిక్లరేషన్‌తో ఆదివాసీలు, బంజారాలు, చెంచులకు లబ్ధి చూకూర్చుతూ.. గిరిజన సంక్షేమానికి రూ. 12,600 కోట్ల పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు నల్లమల్ల ప్రాంతం అంటే నే వెనుకబడిన ప్రాతంగా పరిగణించే వారని అన్నారు. ఎక్కడి నుంచో ఓ నాయకుడు వచ్చి నల్లమల్లను అభివృ ద్ధి చేయాలనే వారని.. సీఎంగా నల్లమల్ల నుంచి మాట్లా డతుంటే తన గుండె ఎంతోఉప్పొంగిపోతోందని కామె ంటచేశారు. పాలమూరు, నల్లమల్ల ప్రాంత వాసినని తా ను గర్వంగా చెప్పుకుంటానని తెలిపారు. దేశంలో ఎక్కడి ఏ ప్రాజెక్ట్ కట్టాలన్నా..పాలమూరు వాళ్లనే పిలిచే వారనే గుర్తు చేశారు. పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నుముకగా నిలిచాయని కొనియాడారు.

## తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీలు...

### రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పోలీసు అధికారుల బదిలీ..

**మొత్తం 77 మంది డీఎస్పీలు, ఏసీపీలకు స్థానచలనం**

**కొందరికి కొత్త పోస్టింగులు కేటాయింపు**


**డీజీపీ జితేందర్ సోమవారం ఉత్తర్వులు జారీ**




**హైదరాబాద్, మే,19, తెలంగాణ పత్రిక:** రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో సోమవారం భారీ మార్పులు చోటుచేసుకు న్నాయి. డీజీపీ జితేందర్ కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పి, ఏసీపీ స్థాయి అధికారులను బదిలీ చేశారు. ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా కొందరికి నూతన పోస్టింగులు కేటాయించగా, మరికొందరిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సింది గా ఆదేశించారు. పోలీసు శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన ఈ బదిలీల్లో పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీవో)గా ఎన్. వెంకటస్వామి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీగా డి. రఘుచందర్‌కు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాల్లో కూడా మార్పులు జరిగాయి. బాలా నగర్ ఏసీపీగా పి. నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి. శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోల కుట్ర భగ్నం..

### ఐఈడీ బాంబులను నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు



**గరియాబాద్,మే 19:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లాలో మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. కూంబింగ్ నిర్వహించే జవాన్లే లక్ష్యంగా ఐఈడీ బాంబులు మావోయిస్టులు అమర్చినట్లు తెలుస్తోంది. అయితే వీటిని గుర్తించిన భద్రతా బలగాలు ఐఈడీ బాంబులను నిర్వీర్యం చేశాయి. తాజాగా మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌర్మొండ్ అడవుల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ అడవుల్లో రెండు ఐఈడీ బాంబులను భద్రతా బలగాలు గుర్తించి అక్కడికక్కడే నిర్వీర్యం చేశాయి. కాగా, గౌర్మొండ్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి వెళ్లాయి. ఈ క్రమంలోనే నక్సల్స్ అమర్చిన ఐఈడీ బాంబులు ఉన్నట్లు భద్రతా దళాలు కనుగొన్నాయి.

### మరో పాక్ గూఢచారి

## నెట్‌వర్క్ గుట్టురట్టు..

### ఆపరేషన్ సిందూర్ వివరాలు లీక్ చేసిన ఇద్దరు అరెస్ట్



**చండీగఢ్,మే 19:** పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసే మరో గూఢచార నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థా న్‌కు కీలక సమాచారాన్ని లీక్ చేసిన ఇద్దరిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురుదాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్,కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. 19నుంచి 20ఏళ్ల వయ స్సున్న ఇద్దరు యువకులు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివ రాలతోపాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌లో సైనిక దళాల కదలికలు, కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు అందించారని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు.

## కాళేశ్వరం కమిషన్ గడువు మరోసారి పొడిగింపు...

**హైదరాబాద్,మే,19,తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అవకతవకలపై న్యాయ విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. విచారణ గడువును జూలై 31 వరకు పొడిగిస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఓ వైపు ఈ విచారణ తుది దశకు చేరుకున్నదని త్వరలోనే కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతున్న వేళ ఈసారి ఏకంగా రెండు నెలల పాటు పొడింగించడం రాజకీయంగా ఆసక్తికర పరిణామంగా మారింది.కమిషన్ నివేదికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే పలుసార్లు బ్యారేజీల నిర్మాణంలో భాగస్వాములైన ఈఎన్సీలు,చీఫ్ ఇంజినీర్లు, అధికారులను కమిషన్ విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. ఈ క్రమంలో కీలక సాక్ష్యాధారాలను సైతం సేకరించింది.



## రేవంత్ రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాలపై లేదు : బండి

**కాళేశ్వరం,మే,19, తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం త్రివేణి సంగమంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పుణ్య స్నానం ఆచరించారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా బండి సంజయ్ కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. ఆ పరమపావని అయిన సరస్వతీ నదీమ తల్లి మనల్నందరినీ చల్లగా చూడాలని అమ్మ వారిని వేడుకోవడంతో పాటు, ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వాముల కరుణా కటాక్ష వీక్షణాలు మనందరిపై ప్రసరించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అన్నారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

## ఐదో రోజు సరస్వతీ పుష్కరాలు..

### కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు...



**కాళేశ్వరం,మే,19, తెలంగాణ పత్రిక:** అరకొర సౌకర్యాల నడుమ కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. సోమవారం సందర్భంగా కాళేశ్వర క్షేత్రానికి భక్తు లు భారీగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానా లు చేసి సైకత లింగాలకు పూజలు చేస్తున్నారు. కాళేశ్వర ముక్తే శ్వరుడు, శుభానంద దేవిని దర్శించుకునేందుకు బారులు తీరా రు. రద్దీకి తగినవిధంగా ఏర్పాట్లు లేకపోవడంతో భక్తుల ఇబ్బం దులు తప్పడంలేదు. పుష్కర ఘాట్ల వద్ద స్నానాలు చేయడానికి, దుస్తులు మార్చుకోవడానికి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇక దర్శనాలకోసం క్యూలైన్లలో భక్తులకు ఇక్కట్లు తప్పడంలేదు.

## బలూచిస్తాన్‌లో పేలిన బాంబు

**న్యూఢిల్లీ,మే19:** పాకిస్థాన్‌లోని అల్లకల్లోలంగా ఉన్న బలూచిస్తాన్ ప్రాంతం మార్కెట్ సమీప ంలో ఓ బాంబు పేలడంతో నలుగురు మరణించారు, 20 మంది ఇతరులకు గాయాల య్యాయని మీడియా సోమవారం పేర్కొంది. అనేక దుకాణాలు ధ్వంసం అయ్యాయి. పేలుడు వల్ల అనేక సంస్థలు అగ్నికి ఆహుత య్యాయని 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యున్' వార్తాపత్రిక పేర్కొంది.



### నినాదాలను చట్టాలుగా

## తీసుకొస్తున్నాం..

- డిప్యూటీ సీఎం భట్టి

**మహబూబ్‌నగర్,మే,19, తెలంగాణ పత్రిక:** తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవానికి భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ గడ్డపై ఉన్న జల్, జంగల్, జమీన్,భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి నినాదాలు చట్టాలుగా మారాలంటే రాష్ట్రంలో మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువచ్చిన నల్లమల డిక్లరేషన్‌తో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాలకు ప్రయో జనం చేకూరుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నా రు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తాం అన్నారు.





## తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, మే,19,తెలంగాణ పత్రిక:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సోమవారం హరియాణా గవర్నర్, సీనియర్ బీజేపీ నాయకుడు) బండారు దత్తాత్రేయ హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బండారు దత్తాత్రేయ, తన ఆత్మకథ పుస్తకంతెలుగు వెర్షన్ "ప్రజల కథే నా ఆత్మకథ"ను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు అందించారు. తన ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావాలని దత్తాత్రేయ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. ఈ పుస్తకం తన రాజకీయ, సామాజిక జీవితంలోని అనుభవాలు, తెలంగాణ ఉద్యమంలో పాత్ర, తెలంగాణ సాంస్కృతిక సంప్రదా యాల పరిరక్షణ కోసం చేసిన కృషిని వివరిస్తుందని,ఈ ఆత్మకథ ఇంగ్లీష్ వెర్షన్ "జనతా కీ కహానీ మేరీ ఆత్మకథ" పేరుతో గతంలోనే భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ఆవిష్కరించారు.

## పోడు భూములు బీడు భూములుగా మారకుండా చూస్తాం: మంత్రి సీతక్క



**నాగర్‌కర్నూలు, మే,19,తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల కోసం తీసుకొచ్చిన 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ఈ రోజు సీఎం రేవంత్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, మంత్రి సీతక్క పాల్గొన్నారు. తెలంగాణలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములకు పోడు పట్టాలు మంజూరైన నేపథ్యంలో బీడు వారుతున్న పోడు భూములకు జలకళను తెచ్చేందుకే సర్కార్ 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్నిప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ప్రారంభం అనంతరం 'స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రులు ప్రసంగించారు. ఇందులో భాగం మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు

## సత్తి.సైదమ్మ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 19): ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని గొల్లగూడెం కు చెందిన సత్తి.సైదమ్మ ఇటీవల గుండెపోటు కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది గుండె కు స్టంట్ చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కుర్రి. హస్సేన్,యాకయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సమాజాసేవకుడు తూడి లచ్చన్న



గంగాధర (తెలంగాణ పత్రిక, మే, 19):కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన కొండి శ్రీనివాస్, అంజనేయ స్వామి మాలధారమణ స్వీకరించి కొండగట్టు పాదయాత్ర సమయం లో యాక్సిడెంట్ జరిగి చనిపోయాడు విషయం తెలుసుకున్న సమాజాసేవకుడు తూడి లచ్చన్న మృతుని ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి 10000/ రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

## బాధితులకు పరామర్శ... - 50 కేజీల బియ్యం అందజేత



నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల పంచాయతీ పరిధిలోని సీతారాం తండాలో శనివారం కురిసిన అకాల వర్షంలో గాలి దుమారానికి బానోతు స్వరూప, రాజు దంపతులకు చెందిన ఇంటి రేకులు కొట్టుకుపోయాయి. టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సీతారాంపల్లి సందర్శించి స్వరూప దంపతులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల రమేశ్, రాగుల కృష్ణ, మాటూరి మల్లేశం, దండ్ల కొమురెల్లి, దండ్ల సంపత్, మంగళారపు వెంకటేశ్, పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర....



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19 (తెలంగాణ పత్రిక): మొగుళ్ళపల్లి మండలం, పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు, గండ్ర వీరాభిమాని బోయిని స్వామి తమ్ముడు బోయినిరాములు – స్వరూప గార్ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . వారి వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు జన్ని రాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం, సీనియర్ నాయకులు గుండారపు రాజు, బండి కుమార్ స్వామి, తిమ్మాపురం ఆనంద్, ఆకినపల్లి చిరంజీవి, మరియు గండ్ర అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 10000 రూ అందజేసినతూడి లచ్చన్న

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,19):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న 10000 పదివేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తడగొండ గ్రామస్తులు టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లవేళలా ఉండాలని గ్రామస్థులు కోరుకున్నారు



## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే

# చట్టపరంగా కఠిన చర్యలు

### - ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

### - కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి



కరీంనగర్ టౌన్,మే19(తెలంగాణ పత్రిక):గతంలో ఇసుక అక్రమ రవాణా చేసి కేసులు నమోదైన చేగుర్తి, దుర్శేడ్ గ్రామాలకు చెందిన నలుగురిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండోవర్ చేశామని చెప్పారు.గతంలో కేసులు నమోదైన,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వివిధ వాహనాలకు చెందిన యజమానులు,డ్రైవర్లను బైండోవర్ చేసే పక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని చెప్పారు.శుభం నగ్రాలే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశానుసారం, ఏ.నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డి ఇసుక అక్రమ రవాణా– చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు.అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.

### - రెండో రోజు ఘనంగా

## శ్రీ మద్ రామాయణ మహా యాగం

మందమర్రి టౌన్ మే 19 (తెలంగాణ పత్రిక):శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణంలో సోమవారం రమణీయంగా సుదర్శన నారసింహ హెూమం నిర్వహించారు. యాగశాలలో తీర్థ గోష్టి ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అనంతరం మిథిలా ప్రాంగణంలో శ్రీ సుదర్శన నారసింహ యాగం ఆరంభానికి మంగళ శాసనం అందించారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించడం కోటి సూర్య ప్రభల భగవానుడి ప్రకాశం వల్లే తొలగి పోతాయని చెప్పారు. ప్రహ్లాదుడు అపారమైన భక్తి ప్రపత్తులు కలిగిన వాడని, ఆ అపర భక్తుడి కోసమే విష్ణువు నారసింహుడి రూపంలో వచ్చి హిరణ్యకశిపుడిని అంతం చేసిన విధానాన్ని జీయర్ స్వామి ఈ సందర్భంగా చాలా విశదీకరించారు. విష్ణు తత్వాన్ని చూపుతూ.. సన్మార్గంలో నడిపించే వాడు సుదర్శనుడు. సుదర్శన భగవానుడు అని చెప్పారు. ఆరాధిస్తే ప్రతి వస్తువులో ప్రతి చోటా దేవుడు ఉంటాడని జీయర్ స్వామి ఉద్బోధించారు. ఇష్టి శాలలో ఈ యాగానికి పూర్ణాహుతి ప్రకటించిన అనంతరం.. యాగశాల హెూమ గుండం వద్ద సైతం పూర్ణాహుతి హవనంతో కార్యక్రమం



ముగిసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధనగిరి అనంతచారీ, కుమారాచార్యులు నవీన్ చార్యులు, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి స్థానా చార్యులు డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నరసింహ చార్యులు, ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల

# - పేదల ఇంటి కల సాకారం

**- పామాల్‌పల్లిలో పథకం ఊపందుకున్న ఇంద్రమ్మ గృహనిర్మాణం- మొదటి విడతలో 20 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నిధుల జమ- సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు**



కేశంపేట/మే 19/తెలంగాణ పత్రిక:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కేశంపేట మం డలం పొమాల్‌పల్లి గ్రామంలో వేగంగా అమలవుతోంది. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన పథకంలో 20 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నిధులు వారి ఖాతాల్లోకి జమ చేశారు.ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతుండగా, పునాది దశ పూర్తయిన లబ్ధిదారులకు ఈ నిధులు అందడం గ్రామస్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రతి దశను పరిశీలిస్తూ ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అర్హులైన వారి బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు పంపిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ మరియు కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ “పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మరియు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అలాగే ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, అధికారులకు గ్రామస్థుల తరఫున మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం” అని పేర్కొన్నారు.గ్రామస్థులు సమూహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపే పని జరుగుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

## విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహిద్దాం

### -హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే

నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల, జేపీ తండా పరిధిలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ పోరాట యోధులు పండుగ సాయన్న ముదిరాజ్, కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణల కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కోసం ఆదివారం రాత్రి క్యాంప్ కార్యాలయంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వీరులు, ముదిరాజ్ ల అస్తిత్వం కొరకు పోరాడిన త్యాగ ధనులు పండుగ సాయన్న ముదిరాజ్, కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలు పాలమాకులలో ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. వారి ఆశయలను కొనసాగించేయడంతో పాటు, అలాంటి మహనీయుల పోరాటం భావి తరాలకు తెలియజేసేందుకు విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. పాలమాకుల వద్ద ముదిరాజ్ పెద్దల కోరిక మేరకు పెద్దమ్మ దేవాలయంను రూ.30 లక్షలతో అద్భుతంగా నిర్మించమన్నారు. ముదిరాజ్



లకు ఏసహాయం ఉన్న తన సంపూర్ణ సహకారం ఉంటుందని హరీష్ రావు అన్నారు. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన హరీష్ రావుకు ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనగోని లింగం గౌడ్, జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల సారయ్య, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నూతన తహసిల్దార్ ను కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల నూతన,తహసిల్దారు,గా బాధ్యతలు చేపట్టిన,దారా ప్రసాద్ ను,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ ను కలిసిన,కొత్వాల,వివిధ రెవెన్యూ విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19(తెలంగాణ పత్రిక): ఘనపూర్ మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దంపతులు. అనంతరం దేవాలయంలో హనుమాన్ స్వాములకు బిక్ష (అన్నదానం) పెట్టారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో స్వాములకు బిక్ష (అన్నదానం) పెట్టినారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,19(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ సింగరేణి రెస్క్యూ స్టేషన్ లో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు . ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో దిన దిన అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి సింగరేణి అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పట్టణంలో భార్య గోంతుకోసి హత్య చేసిన భర్త



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19: అనుమానంతో బార్యను భర్త గోంతు కోసి హత్య చేసాడు.ఈ సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది.ఆర్మూర్ పట్టణంలోని పెద్దబజార్ కు చెందిన ముద్దంగుల అంజలి, గంగాధర్ లు ధంపతులు. ఇరువురు మద్య ఇటీవల కాలంలో అనుమానాలతో గోడవలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం భార్య అంజలిని భర్త గంగాధర్ గోంతుకోసి హత్యకు పాల్పడ్డారు.సంఘటనా స్థలాన్ని ఆర్మూర్ ఎస్ హె హెూ సత్య నారాయణ గౌడ్ పరిశీలించి వివరాలను సేకరించి కేసు నమోదు చేశారు.భార్య అంజలిని భర్త గంగాధర్ కత్తితో కోసి హత్య చేశాడని స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఘటన స్థలంను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య పరిశీలించారు.

## జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా

వేంసూరు, మే 19 (తెలంగాణ పత్రిక) వేంసూరు మండలం, భరణిపాడు గ్రామంలో రైతన్నలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు. దేశం లో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, పొంగులేటి, రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వెంకటప్పరెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి, సొసైటీ కూరపాటి నాని, ఏఓ, ఎఈఓ, ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పుచ్చకాయలు సోమిరెడ్డి, వేంసూరు మండలం, భరణిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డా॥ఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, ఫైజర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది.

### 1/70, ఏజెన్సీ చట్టాలను పంచాయతీ కార్యదర్శులు తుంగలో తొక్కుతున్నారు

## ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు కానీ గిరిజన చట్టాలు

**- ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు.- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు.-ఏజెన్సీ చట్టాల అమలుపై దృష్టి సారించాలి.-:సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ డిమాండ్**



కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రాల్లోని. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా. సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ కోరారు. చుంచుపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని, 1/70 చట్టం అమలులో ఉందన్నారు ఇక్కడ ఏజెన్సీ చట్టాలు ఉన్నా పటిష్టంగా అమలు జరగట్లేదని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాంతంలో కొంతమంది అక్రమార్కులు ఏజెన్సీ ఏరియాలో అనుమతులు లేకుండా అక్రమంగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా విద్యానగర్ కాలనీ చింతలచెరువు పక్కన ఉన్న బఫర్ జోన్లో బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ.. ధనార్జన చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో విద్యానగర్ కాలనీలో జీవి మాల్, సిఎంఆర్, భవిత హాస్పిటల్ బిల్డింగ్, ఎస్కేటి బిల్డింగ్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అపార్ట్మెంట్లతో పాటు మరికొన్ని బహుళ అంతస్తులను అక్రమంగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణాలకు కొంతమంది అధికారుల సహకారం ఉన్నట్టు తమకు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. విద్యానగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ వీటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య హరీష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా కార్యదర్శి బోడ మంగ్య నాయక్, ధరావత్ నాగరాజు నాయక్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా నలుమూలల నుండి 23 ఫిర్యాదుల స్వీకరణ

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 19 :– ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రజా ఫిర్యాదుల కోసం అని ప్రతి సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి తమ సాధక బాధకాలను జిల్లా ఎస్పీ కి తెలియజేయడం జరిగింది. సమస్యలను విన్న వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చి దిశా నిర్దేశం చేశారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 23 ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందజేయగా అందులో భూ కబ్జాలు, కుటుంబ కలహాలు, వడ్డీ వ్యాపారుల పై, భార్యాభర్తల కలహాలు, కోర్టు కేసులు, చిన్న చిన్న గ్రామంలో ఎదురయ్యే సమస్యలు, సొంత ఇంటి వారితో కిరాయిదారులతో ఉండే సమస్యలు లాంటివి జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగింది, సమస్యలను విన్న వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇవ్వడం జరిగింది.సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగమాధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన భద్రత..మన బాధ్యత

### మన తప్పు వల్ల ఇంకెవరికీ కన్నీళ్లు రాకూడదు-మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక): మనం బాధ్యతతో భద్రంగా వ్యవహరించాలని, మన తప్పిదం వల్ల ఇంకెవరికీ కన్నీళ్లు రాకూడదని మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ అన్నారు. సోమవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోడ్లపై వడ్లను, మొక్కజొన్న కంకులను ఆరపెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు ఏర్పడుతున్నాయని, ఇటీవల అనేక ప్రమాదాలు జరిగాయని, రాను నష్టాలు కూడా సంభవించాయన్నారు. మనం పండించిన అన్నం మన ప్రాణం అయితే..అదే అన్నం మన తప్పు వల్ల ఇతరులకు ప్రాణహాని కలిగిస్తే బాధ ఎవరిదన్నారు. మీరు ఒక్క జాగ్రత్త–ఓ కుటుంబాన్ని కాపాడుతుందని, ఇప్పటికైనా రోడ్లపై వడ్లను, మొక్కజొన్న కంకులను ఆరబెట్టకుండా..ప్రత్యామ్నాయ స్థలాలలో మాత్రమే ఆరబెట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ బి అశోక్ రైతులకు సూచించారు.

## నిజామాబాద్ లో 20వ తేదీన డయల్ యువర్ ఆర్టీసీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19: నిజామాబాద్ రీజియన్ పరిధిలో ఈ నెల 20న డయల్ యువర్ ఆర్టీసీ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్ఎం జ్యోత్స్న తెలిపారు. 20వ తేదీ మంగళవారం సాయంత్రం 4గంటల నుంచి 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. నిజామాబాద్ 995 92260 11, 9959226019, 9959226001, నిజామాబాద్ -1 99 59226016, నిజామాబాద్-2 9959226017, 9959 226018, బాన్సువాడ 9959226020 నంబర్లకు సంప్రదిం చాలన్నారు. ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.

## దళిత విద్యార్థి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 19 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ తిరుపతి జిల్లాలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి పై దాష్టికం కులం పేరుతో దూషించవద్దని అన్నందుకు హాకీ స్టిక్స్ రాడులతో అమానుషంగా దాడి చేశారు వారిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు పెట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు కాలేజీలో సీనియర్ అన్న గౌరవం లేకుండా జూనియర్ విద్యార్థి కులం పేరుతో దూషించడం చెప్పడమే పాపంగా మారిందని ఫలితంగా రౌడీ శీటర్లతో కలిసి దళిత విద్యార్థిపై విచక్షణ రహితంగా దాడి చేశారు కారులో కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టారు కత్తులతో తలపై కోశారు అరవకుండ నోట్లో గుడ్డ పెట్టి హాకీ స్టిక్స్ తో రాడులతో దాడికి దిగారు అంతటితో ఆగకుండా విచక్షణ రహితంగా ప్రవర్తించిన వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

## ఆ శివుని ఆశీస్సులు చంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఉండాలి

### -నూతన శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి-నూతన శివాలయం నిర్మాణానికి రూ.1,01,116 విరాళంగా ఇచ్చిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన చంద్రారెడ్డి వ్యాపార నిమిత్తం మహారాష్ట్రలోని చంద్రపూర్ లో స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఆయనకు జన్మనిచ్చిన సుబ్బక్కపల్లి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న నవాబుపేట గ్రామంలో శిథిలావస్థకు చేరిన శివాలయాన్ని కూల్చివేసి..గ్రామస్తుల సహకారంతో కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి నూతన శివాలయాన్ని కట్టడానికి పూనుకున్నారు. కాగా చంద్రపూర్ లో స్థిరపడ్డ చంద్రారెడ్డి అతని కుమారులు అర్జున్ రెడ్డి, కృష్ణారెడ్డిలు నూతన శివాలయ నిర్మాణానికి ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. నూతన శివాలయ నిర్మాణానికి పెద్ద మనసుతో ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని ఇచ్చి భక్తిని చాటుకున్న ఆయన కుటుంబంపై ఆ శివుని ఆశీస్సులు ఉండాలని కాంక్షించారు.

## శ్రీ శంకర దాసమయ్య స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు



మల్లాపూర్ మే 19 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో మేరు కుల దైవమైన శ్రీ శంకరాదాసవయ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.మేరు కులస్తులు మహిళలు భక్తులు ఇందులో పాల్గొన్నారు.మల్లాపూర్ మండలంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో శ్రీ శంకర దాసమయ్య సహిత శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... ఆలయంలో ప్రతిష్టాపన ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ విగ్రహాలు శోభయాత్ర పుణ్యహ వాసనం రక్త బంధం. అఖండ దీపారాధన న నిత్య హొమం జలధివాసం.19 యంత్రస్థాపన విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణం బోనాలు పూర్ణహుతి మహా అన్నదానం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రామగిరి లింబాద్రి,వెన్నం ప్రభాకర్,గట్ల రవి, రాపర్తి వినోద్ రాగళ్ల సత్యనారాయణ తదితరులు మహిళలు,సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఒక వరం లాంటివి - చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నార్సింగి మే 19 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యెన్నం రాజేందర్ రెడ్డి,సంపత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన 5 గురు లబ్ధిదారులకు 2 లక్షల 19 వేల రూపాయిల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఒక వరం లాంటివని వాటిని లబ్దిదారులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని కొనియాడారు.చెక్కులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంజూరుకు కృషి చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్,పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి,మండల నాయకులు రాజేష్,జహీర్,మోతీలాల్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో మంచి నీటి కట కట..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 19:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 6,7,8 వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలని వాసులు సోమవారం రోజున నిరసన చేపట్టారు. మహిళలు ఖాళీ బిందెలు బకెట్లతో కాలనీలో నిరసన తెలిపారు. 20 రోజుల క్రితం రెండు బోర్లు కాలిపోయయని ఇప్పటి వరకు మరమ్మతులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు ఒకటి రెండు బిందెలు మాత్రమే వస్తున్నాయని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, బోర్లు రిపేర్లు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని మమ్మల్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారని కాలనీవాసులు మండిపడ్డారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వనమా రాఘవేందర్ రావు



కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జగ్గుతండాలో బానోత్ వీర ప్రతాప్ ఉషారాణి పెళ్లి సందర్భంగా వారిని ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు, డిష్ నాయుడు, ఏనుగుల శ్రీను,యాదయ్య, కంచర్ల రామారావు, జగ్గు తండా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని వధూవరులని ఆశీర్వదించినారు

## కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

కోటగిరి తెలంగాణ పత్రిక మే 19:కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలుర నందు 2025 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ, మైనార్టీయేతర వర్గాల తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ కోరారు. కళాశాల నందు ఎంపీసీ,బైపీసీ ఇంగ్లీష్ మీడియం గ్రూపులలో అడ్మిషన్స్ పొందగలరని సూచించారు. చివరి గడువు జూన్ నెల 30వ తేదీ వరకు అడ్మిషన్ల గడవు ఉందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు కళాశాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య కలశాలను సందర్శించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ విద్యార్థుల తల్లిదండ్రులకు కోరారు. మరిన్ని వివరాల కొరకు ఈ కింది నంబర్లకు 9493040786, 9154365020 సంప్రదించాలని కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రి పై లంబడోళ్ళ లడాయి మోతిలాల్ నాయక్

**- ఏజెన్సీ చట్టాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారు గిరిజన సంఘం నాయకుల జోలికి వస్తే సహించం- భద్రాద్రి ఏజెన్సీ జిల్లాలో గిరిజనులపై అణిచివేత సరికాదు.- లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి**

**- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. లావుడియా ప్రసాద్ నాయక్**

కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్ కేంద్రంలో శనివారం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ విలేకర్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. త్వరలో కొత్తగూడెంలో వేలాది మందితో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్లో ఓ గిరిజనుడి ఇంటి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ అక్కడ కొంతమంది దాడులకు దిగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ మహానుభావుడి విగ్రహ ఏర్పాటుకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని తెలిపారు. అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో గిరిజన తండాల పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే పోడు భూములపై



మొదటి సంతకం చేస్తామని చెప్పిన హామీ ఏమైందని దేవా చేశారు. జిల్లాలోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అగ్గిపుట్టిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు దేవిలాల్ నాయక్, నాయకులు సీతారాం నాయక్ శంకర్ నాయక్, పురి సింగ్ నాయక్ కృష్ణమూర్తి నాయక్, రేవంత్ నాయక్, సాగర్, శిరీష భాయ్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన దుర్గం సంగీత తన కూతురు మానసిక వ్యాధితో బాధపడుతుందని, దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామానికి చెందిన అరిందుల సుధాకర్ తాను కొనుగోలు చేసిన భూమికి పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన కవిత మండల్ తన భూమిని గత 10 సంవత్సరాలుగా ఒక వ్యక్తికి కౌలుకు ఇచ్చానని, ఇప్పుడు ఆ భూమి నాది అని ఆక్రమించుకున్నాడని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం సోనుపటేల్ గూడ గ్రామానికి చెందిన మిశ్రమ తూర్పు బాయ్ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన సోనులే సంతోష్ బాబు గ్రామ శివారులో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం రహ పల్లి గ్రామానికి చెందిన మారేశెట్టి



గురువయ్య తన భూమికి కొలతలు చేయడానికి ఎఫ్ లైన్ డి డి కట్టానని, కొలతలు చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం ఊసేగం గ్రామానికి చెందిన మడావి శ్యామ్ సుందర్ తనకు ఎలాంటి వ్యవసాయ భూములు లేవని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు గ్రామపంచాయతీలో కామాటిగా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ యు మండల కేంద్రానికి చెందిన కొత్తూరు అంద్రయ్య తన తాతగారు గతంలో గ్రామ సేవకుడిగా పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వం కొంత భూమిని ఇనాముగా ఇచ్చిందని, ఇట్టి భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు- 37-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు.**



ఏటూరునాగారం(ములుగు) మే19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గృహనిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లాస్థాయిఅధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనంలోని ఆరు జాతీయ అవార్డులు సాధించడం అభినందనీయం




సంగారెడ్డి మే 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... రుద్రాన్స్ అతి చిన్న వయసులోనే 6 జాతీయ రికార్డులు సాధించడం అభినందనీయమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో రుద్రాక్షను సోమవారం ప్రత్యేకంగా సన్మానించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుద్రాన్స్, 47 నిమిషాల్లో 3.27 కిలోమీటర్ల దూరం ఏకకాలంలో నడిచినట్లు తెలిపారు. చిన్నతనంలోనే ఇంత నడక నడిచిన రుద్రాన్స్ రాబోయే తరానికి మంచి ఆటగాడిగా అవుతాడని కలెక్టర్ తెలిపారు. 47 నిమిషాల్లో మూడు పాయింట్ 27 కిలోమీటర్ల దూరం నడవడం అంటే ప్రత్యేకత ఇమ్యూనిటీ పవర్ ఎక్కువగా ఉందని ఆమె తెలిపారు భవిష్యత్తులో మంచి క్రీడాకారునిగా తయారు చేస్తామని తల్లిదండ్రులు తెలపడం అర్శించదగ్గ విషయమని ఆమె తెలిపారు. పటాన్చెరుకు చెందినతల్లి అపురూప, తండ్రి సత్యనారాయణ రెడ్డి లా కొడుకు రుద్రాన్స్ రెడ్డి,ఇద్దరు కలిసి సంగారెడ్డి కలెక్టరేట్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను రుద్రాన్ష్కుఅందించడం జరిగిన ది. ఇలాంటి ఈ చిన్న పిల్లలను చిన్నప్పుడు నుంచి ఆటలలో గాని పాటలలో గాని ముందుటట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. 47 నిమిషాల్లో 3. 23 కిలోమీటర్ల దూరం ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. గంట వ్యవధిలో ఫోర్ ఫైవ్ 29 కిలోమీటర్లు ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. ఏప్రిల్ 9వ తేదీన 4.29 కిలోమీటర్ల దూరంని ఏకకాలంలో నడిచినందుకుగాను ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రాండ్ మాస్టర్ టైటిల్ ని కూడా సొంతం చేసుకున్నాడు అదే సమయం అదే దూరానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా రుద్రాక్షను వరించింది. దాంతోపాటురికార్డ్ కూడా ఈ బాలుడు ఎక్కించుకున్నాడు. ఈ రికార్డులన్నిటికీ ఆ చిన్నారి తాత నరేందర్ రెడ్డి ప్రోత్సహించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నడక ప్రాక్టీస్ చేయించి రికార్డులను కైవసం చేసుకునే విధంగా తర్ఫీదు ఇచ్చారు. చిన్ననాటి నుంచి ఆ పిల్లాడికి నడకపై ఆసక్తి ఉ ఒడడంతో తాతా మరింత భూతం అందించారు దీంతో ఆరు రికార్డులు చేసుకోగలిగాడు రానున్న రోజుల్లో భారతదేశానికి మంచి క్రీడాకారులను తయారు చేస్తామని కుటుంబ సభ్యులు కలెక్టర్కు తెలిపారు.

# దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే 19 (తెలంగాణ పత్రిక): ఆ దుర్గామాత ఆశీస్సులతో భూపాలపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి, సంక్షేమంలో ముందుకెళ్తూ ప్రజలందరూ సంతోషంగా జీవించాలని కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు సింగరేణి కార్మికులు మరియు సింగరేణి యాజమాన్యం సహాయ సహకారాలతో నిర్మించుకున్న దుర్గాదేవి ఆలయంలో ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ,ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమంలో సింగరేణి రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న స్వామి మాస కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారి వెంట భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



కటకం జనార్ధన్, మాజీ ఎంపీపీ విద్యాసాగర్ రెడ్డి, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, గండ్ర యువసేన నాయకులు కరాటే శ్రీను, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులతో కలిసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం కరపత్రం ఆవిష్కరణ

**అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తారీఖున విజయవంతం చేయాలని ప్రజా కళాకారుడు బాదే నర్సయ్య**

గరిడేపల్లి:మే19 ( తెలంగాణ పత్రిక) కార్మికులతో కలిసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తారీఖు విజయవంతం చేయాలని హుజుర్నగర్ నియోజకవర్గంలో కార్మికులతో కలిసి కరపత్రం ఆవిష్కరిస్తూ ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మాట్లాడుతూ ఈ భూమిపై ఒకప్పుడు చాలా రకాల ప్రాణులుండేవి. అవన్నీ అంతరించిపోయాయి.ఇప్పటికీ చాలా వాటిని చంపేస్తున్నారు. పక్షులు చూద్దామన్నా కనిపించట్లేదు. తేనెటీగల సంఖ్య తగ్గిపోతోంది. ఫలితంగా ఆహార దిగుబడి తగ్గుతోంది. దిగుబడి పెంచేందుకు పురుగుమందులు, రసాయనాల వాడుతుంటే.. భూమి నాశనం అవుతోంది. సముద్ర జీవుల్ని కూడా బతకనివ్వట్లేదు. ప్రభుత్వాల మాటలే తప్ప చేతల్లో పర్యావరణ రక్షణ కనిపించట్లేదని ప్రకృతి ప్రేమికులు ఏటా ఆవేదన చెందుతూనే ఉన్నారు చిత్రమేంటంటే... ఇలాంటి రోజు వచ్చినప్పుడు దేశాలన్నీ భూమిపై ఎంతో ప్రేమ చూపిస్తాయి. నెక్స్ట్ డే నుంచి కథ మామూలే. భూమికి అత్యంత హాని చేస్తున్నది మనుషులే. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇవి చాలనట్లు అధిక జనాభా సమస్య మరొకటి. వీటికి తోడు భూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయంటే కారణం భూతాపమే. తెలంగాణ హరితహారంలో కోట్ల మొక్కలు పెంచినా... చల్లదనం రావట్లేదంటే కారణం.. వాయు కాలుష్యం అంతకంటే ఎక్కువగా ఉండటం వాల్ల 1972లో తొలిసారి



ప్రపంచ పర్యావరణ దినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ రోజు.. మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో పెద్ద కాన్ఫరెన్స్ పెట్టింది. 1974లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే... ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుంది. ఎందుకంటే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కాబట్టి. భూమికి కలుగుతున్న రకరకాల కాలుష్యాలను గురుంచి వివరించారు ఈ కార్యక్రమంలో తోట హుస్సేన్ నాయుడు, వెంకటనారాయణ, రాములు,వెంకన్న,రామయ్య, రామన్న, తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు ప్రయోగశాలలే మూలం

**- ఆరోగ్య ఉప కేంద్రానికి భూమిపూజ**

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ టౌన్,మే19(తెలంగాణ పత్రిక):విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు ప్రయోగశాలలే కేంద్ర బింధువు అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ప్రయోగశాలలోనే జరుగుతాయనని, ఈ పాఠశాలలో ప్రయోగశాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు ఈ ప్రయోగశాల వేదిక కావాలని ఆయన అభిలషించారు. మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ ఆర్. తిరుమల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్ర సురేష్, పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, బుర్ర శ్రీధర్, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి శ్రీనివాస్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, బాకారపు రమేశ్, కె. చిరంజీవి, బోళ్ల మురళీధర్, ఆకుల నర్సింగరావు, శ్యామ్, వరహాలచారి, బక్కారెడ్డి, బి.సునిల్, రామగిరి సంతోష్, గుడాల మహేందర్, సంపత్, శ్రీనివాస్, ఎన్. బాపురావు, చలిగంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# చింతలచెరువు కట్ట ఆత్మలింగేశ్వర ఆలయంలో ఘనంగా జీర్ణోధ్ధరణ పూర్వక ప్రతిష్ట మహాకుంభాభిషేక మహెూత్సవం పూజలు

**పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాత పాల్వంచ లోని చింతలచెరువు కట్ట పై ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామివారి దేవాలయంలో జీర్ణోధరణ పూర్వక ప్రతిష్టా మహాకుంభాభిషేకం. పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన పూజల్లో స్థాపిత దేవత పూజలు, ప్రసాదన్యాసము, బ్రహ్మ శిలా సంస్కారం, రత్నన్యాసము, ధాతున్యాసము, బీజాన్యాసము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్టలి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం ప్రధాన అర్చకులు సర్వదేవభట్ల జితేందర్ శర్మ,ఆధ్వర్యంలో జరిగిన పూజలు అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి,దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయాన్ని ముస్తాబు చేసిన బీరన్న కుటీరం స్వాములు...





వీణవంక ప్రతినిధి, మే19( తెలంగాణ పత్రిక) వీణవంక మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయాన్ని బీరన్న కుటీరం స్వాములు పదివేల రూపాయలతో హనుమాన్ జయంతి ఉత్సవాలకు, హనుమాన్ ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు. హనుమాన్ స్వాములు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల క్రితం హనుమాన్ స్వాములు అందరూ కలిసి కలర్స్ వేయడం జరిగిందని, మళ్లీ హనుమాన్ జయంతి ఉత్సవాలకు, బీరన్న కుటీరం స్వాములం అందరం కలిసి 10,000 రూపాయలతో రంగులు కొనుగోలు చేసి, వెయ్యడం జరిగిందని, స్వాములందరికీ ఆంజనేయస్వామి ఆశీర్వచనాలు ఉంటాయని, గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ముష్క శ్రీనివాస్,ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం, కోండ్ర శ్రీనివాస్, స్వాములు మహేష్,మల్లేష్, రంజిత్, నరేష్,కన్నె స్వాములు సింహ శివ విక్రాంత్ యాదవ్, రాజు, చరణ్, అవినాష్, అరవింద్, వెంకట్, సాత్విక్, పవన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డి.బి.ఆర్.పి పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ రవిచంద్ర రెడ్డికి వినతి



నర్సంపేట మే 19 (తెలంగాణ పత్రిక) నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ 111 ప్రభుత్వ భూమిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి నిరుపేదలైన వారు గుడిసెలు వేసుకుంటే 2020లో గుర్రపు రమాదేవి బైరు భవాని ఆ భూమి మాది అంటూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న దళితుల మీద తప్పుడు సర్వే నెంబర్లతో వారిపై కేసులు పెట్టించి సుమారు 500 మంది గుడిసెలను పోలీస్ సహకారంతో జెసిబి పెట్టి తొలగించి గుడిసె వాసులను ఇబ్బందులు పెట్టరు.111 ప్రభుత్వ భూమి ఇప్పటికైనా సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలని తాసిల్దార్ రవిచంద్ర రెడ్డిని కోరిన డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి బాబు .ఈ కార్యక్రమంలో డిబిఆర్పి డివిజన్ మహిళా కమిటీ అల్లం రాజక్క గండికోట సమ్మక్క డిబిఆర్పి నర్సంపేట మండల ఇన్చార్జి కొలెపాక మొగిలి బాదావత్తు సక్రు పిట్టలేలేంద్ర మునిగాల దేవయ్య మాలోతు విజయ్ దామెర యెల్ల బాయ్ డి సి బాబా దామెర ప్రసాద్ తెప్ప విజయ మొద్దు కోమల పల్లె పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి టీచర్ (లక్ష్మి)కీ నివాళి



కల్లూరు, మే 19 (తెలంగాణ పత్రిక) :ఇటీవల కల్లూరు విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ టీచర్ దయాల లక్ష్మి టీచర్ వృద్ధాప్య సమస్యలతో పరమపదించగా విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుమార్ లక్ష్మీ టీచర్ నివాసానికి వెళ్లి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీచర్ తో ఉన్న అనుభవాలను వారి కుమారుడు దయ్యాల కిషోర్ దత్తుతో పంచుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట వారి అన్నయ్య రిటైర్డ్ టీచర్ వెంకట్ రాంప్రసాద్, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,ఎంపీ సురేష్ షెట్కార్

జహీరాబాద్ ప్రతినిధి మే 19(తెలంగాణ పత్రిక):జహీరాబాద్ సీఎం సభ స్థలి నీ సందర్శించి న కలెక్టర్ వల్లూరి క్రాంతి గారు ఎంపీ జహీరాబాద్ సురేష్ కుమార్ శెట్కార్ గారు జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ డా చంద్ర శేఖర్ మాజీ మంత్రివర్యులు గారు బి శ్రీనివాస్ రెడ్డి గారు కి భాస్కర్ రెడ్డీ డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంత్ రావు పాటిల్ శుక్ల వర్ధన్ రెడ్డీ జహీరాబాద్ పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి గారు సిద్ది లింగయ్య స్వామి పి ఎ సి ఎస్ చైర్మన్ మహమ్మద్ గౌసోద్దీన్ మాజీ వైస్ ఎంపీపీ న్యాల్కల్ బి చంద్రప్ప మాజీ జడ్పీటీసీ గారు నియోజకవర్గం నాయకులు జిల్లా అధికారులు షాకీర్ భాయ్ మాజీ వైస్ ఎంపీపీ ఇనాయత్ భాయ్ మొయిజ్ భాయ్ ఝాంగీర్ భాయ్ యూనుస్ కౌన్సిలర్ మాజీ రాములు నేత మొయిజ్ లాస్కరి తదితరులు హెలిప్యాడ్ సభ ప్రగానం నింజ్ రోడ్ అన్ని కలెక్టర్ గారు ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారు జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి చంద్ర శేఖర్ గారు సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డీ గారు అందరు కలసి సభ విజయవంతం చెయాలి అని ఎంపీ గారు చెప్పారు



## పాత సూరారం లో ఘనంగా బొడ్రాయి,ముత్యాలమ్మ,పోతురాజు, తత్ పరివార దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవము

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి 19 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధి పాత సూరారం లోని కోయ గుంపులో ఘనంగా,శ్రీ శీతల పరమేశ్వరి నాభి శిలా (బొడ్రాయి), ముత్యాలమ్మ, పోతురాజు, మరియు తత్ పరివార దేవతామూర్తుల ప్రానః మరియు విగ్రహాప్రతిష్టా, మహోత్సవం నిర్వహించారు. సోమవారం తుంగారం సిద్ధాంతి బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి శర్మ, ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు పూజలు జరుపుతున్నారు.ఈ పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెస్సు రాములు, కొర్సా వీరభద్రం, మెస్సు రాము, మెస్సు పద్మారావు, తోలెం బాబురావు, పోడియం సత్యం, నక్కరబోయిన సైదులు, బోళ్ల కృష్ణ, పులిగుజ్జు సీతారాములు, పులిగుజ్జు రాము, గలిగే మహేంద్ర, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

### - ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందజేసిన-సామాజిక సేవకులు కర్నే బాబురావు



కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మణుగూరు ఏరియా సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ వర్కర్లుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయనీ సంబంధిత కాంట్రాక్టర్ మరియు వారి సూపర్వైజర్ మరియు కొంతమంది సింగరేణి ఎండి గారి ఆదేశాలను జిల్లా కలెక్టర్ మరియు ఏరియా జిఎం గారి ఆదేశాలను సూచనలను పరిణలోకి తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా బ్యాక్ డోర్ లో ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారనీ. నిర్వాసితులు చెప్పులు అరిగేలా తిరిగినా కూడా పరిష్కారం కావడం లేదన్నారు. తెర వెనుక వారికి నచ్చిన వారికి ఉపాధి కల్పిస్తున్నారనీ అధికారులు ఈ విషయాన్ని పసి కట్టలేక పోతున్నారన్నారన్నారు దయచేసి జిల్లా కలెక్టర్ మరియు మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ గారు స్పందించి సంబంధిత ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ గారికి తగు ఆదేశాలు జారీ చేయాలని భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి భూ నిర్వాసితులు కూడా పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్



మెదక్జిల్లా ప్రతినిధి 19 మే (తెలంగాణ పత్రిక) :సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకుదరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని,సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు భాద్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు , పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయనివాటినిపరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణి దరఖాస్తులు,12 ఇందిరమ్మ ఇండ్లు 13, రేషన్ కార్డుకు సంబంధించి-03 ఇతర సమస్యలు -34 మొత్తం 62 ప్రజావాణిద దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారువీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం -విడతల వారిగా రూ 9 లక్షల వసూలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుంచి ఒక వ్యక్తి రూ.9లక్షలు వసూలు చేశాడని తేజావత్ పీరు అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.నిజామాబాద్ రూరల్ మండలం లింగితండాకు చెందిన తేజావత్ పీరును తన బంధువైన సిరికొండ మండలం చీమన్ పల్లికి చెందిన ఒక వ్యక్తి తాను చాలా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించానని, నీకు కూడా ప్రభుత్వ ఉద్యోగం (పోస్ట్ ఆఫీస్ లో) ఇప్పిస్తానని మాయమాటలు చెప్పాడు. అతడి మాటలను నమ్మిన పీరు విడతల వారీగా రూ.4లక్షలు అతడికి చెల్లించింది. వీటిలో రూ.3లక్షలు తన భర్త ఫోన్ పే నుంచి చెల్లించగా,మిగతా లక్ష రూపాయలు నగదు ఇచ్చింది.డబ్బులు తీసుకున్న మోహన్ రేపుమాపు అంటూ దాటవేస్తూ వచ్చాడు.తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని లేదా తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని పీరు ఒత్తిడి చేయడంతో పోస్టాఫీస్ లో ఉద్యోగం వచ్చిందని ఒక నకిలీ అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చాడు. అది ఫేక్ అని తేలడంతో పీరు మోహన్ ను నిలదీయగా, ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని, కోర్టులో జాబ్ ఇప్పిస్తానని మళ్లీ నమ్మించి రూ.5లక్షలు వసూలు చేశాడు. కోర్టులో జాబ్ వచ్చిందని చెప్పి, జిల్లా జడ్జి సంతకం ఫోర్జరీ తో అపాయింట్ మెంట్ ఆర్డర్ కాపీని ఇచ్చాడని పీరు ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యోగం పేరుతో తనను నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసం చేశాడని, వెంటనే అతడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితురాలు పీరు కోరుతోంది.

## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిధం: సిపిఎం



సంగారెడ్డి మే19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉదయ భాస్కర్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో సెమినార్ సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్వాతంత్రంతో పాటు కార్మిక, రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు. ఆయన దేశానికి ఇచ్చినటువంటి ఆర్థిక అనుబంధం రైతులకు చేయడం స్వాతంత్రం కోసం రగిలిలిపోయిన అలాంటి వ్యక్తి కార్మికుల ఉద్యమానికి డైరెక్షన్ ఇచ్చినటువంటి పుచ్చలపల్లి సుందరయ్య ఇవన్నీటిని మార్గాల్లో పెట్టుకుని నడిచిన మార్గం మంచిదని ఆయన తెలిపారు. కార్మిక సంఘాలు కర్షిక సంఘాలు రైతు సంఘాలు ముందుకు నడవాలని ఆయన యొక్క ఆశయమని, అలాంటప్పుడు ఆయన అడుగుజాడల్లో మనం కూడా నడవాలని ఆయన తెలిపారు. ఊరు వాడ పల్లెల్లో అందరూ ఆయన వర్ధంతిని జరుపుకుంటారని ఆయన తెలపడం జరిగినది. దేశంలో ఉండే ప్రజలకు చేసినటువంటి సేవా చాలా మహనీయమైనదని ఆయన తెలిపారు.

## ముస్తఫానగర్ లో వైద్య పరీక్షలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 19:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఏఎన్ఎంలు జ్యోతి ఆశా వర్కర్ స్వప్న గ్రామస్తులకు బిపి షుగర్ టెస్టులు నిర్వహించారు ఈ టెస్టులు దాదాపు 200 మందికి చేశారు అందులో షుగర్ ఎక్కువ ఉన్నవారిని స్థానిక హాస్పిటల్ కి వెళ్లి డాక్టర్ సంప్రదించి తగిన మందులు వాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో బండ రమేష్ తో పాటు ఇతరులు ఉన్నారు

## టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ...



మహబూబాబాద్ మే 19(తెలంగాణ పత్రిక):ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభల కరపత్రాన్ని, పోస్టర్ లను మహబూబాబాద్ లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిసిడిఓ విజయకుమారి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ లు ఆవిష్కరించారు.ట్రైబల్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈనెల 30వ తేదీన వరంగల్ లోని హరితకాకతీయలో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభలు జరగనున్నాయి.టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు తేజవత్ రవినాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ..ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బానోతు లక్ష్మణ్, జిల్లా ప్రచారసహాయకార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, శ్రీకుమార్, గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



రాయికల్ మే 19(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం రోజున ఆలయ చైర్మన్ బాలే అరుణ, బాలే రాజేష్ బాబు మనీషా, ఆధ్వర్యంలో పురోహితులు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరపారు. అల్లీపూర్, సింగారావుపేట,కిష్టంపేట,శ్రీరామ్ నగర్,కురమపల్లి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్న దాన ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి చెందిన ఎంబారి వెంకట్ రెడ్డి గుడికి వచ్చే భక్తులకు ఆటో సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య,అల్లీపూర్ మాజీ సర్పంచ్ లు బాలె శోభారాణి, అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాలే చంద్రశేఖర్, మోర విజయలక్ష్మి వెంకటేష్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్పు లక్ష్మణ్ అడ్లూరి కుమార్

గొల్లపల్లి మే 19(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని 31,58,500 రూపాయల 102 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకుఅందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రవీందర్ రావు మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్క నిశాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ లంబా లక్ష్మణ్ ధనవ్వ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన వెతుకు వాని కుటుంబానికి రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

(తెలంగాణ పత్రిక రేగోడు మే 19) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మెతుకు వాని కుటుంబానికి రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు మెతుకు వాని కుటుంబానికి రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యామ్ రావు, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ సెట్, ఫాజిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దశరథం, శివకుమార్, మల్లికార్జున్, ఎన్ ఎస్ యు ఐ ఉపేందర్, ఎల్ రాజు గౌడ్, కృష్ణ, శేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 19 (తెలంగాణ పత్రిక): కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వరిధాన్యాన్ని తేమ శాతం కొలిచి నిర్ణీత తేమశాతం రాగానే వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం బండచర్లపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నుండి సేకరించిన వరిధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు హమాలీలా కొరత ఉందని... ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనపు కలెక్టర్ వెంటనే జిల్లా సహకార అధికారి మరియు స్థానిక తహసీల్దార్ తో మాట్లాడి హమాలీల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యం కేంద్రాలలో నిలువ ఉంటే వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరిధాన్యాన్ని తేమ శాతం కొలిచి నిర్ణీత తేమశాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. వరిధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు, స్థానిక తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, గతంలో కంటే నాలుగు రెట్లు ఎక్కువ సేకరణ

## - ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిరంతరం తనిఖీలు సమీక్షలు- మరిపెడ క్లస్టర్ లో ఇప్పటి వరకు 35,571, మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు- పౌర సరఫరాల శాఖ అధికారి ఏ.ప్రేమ్ కుమార్




డోర్నకల్ మే 19(తెలంగాణ పత్రిక):జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని పౌరస రఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి పేర్కొన్నారు.సోమవారం జిల్లాలోని మరిపెడ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, లతో కలిసి (ప్రెస్ మీట్) నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి, మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.మరిపేడలో గత రబీ సీజన్ 23- 24, లో 6346, మెట్రిక్ టన్నులు కాగా ఈ రబీ సీజన్లో 24- 25 ఇప్పటి వరకు అత్యధికంగా 35,571, మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు జరిగిందన్నారు.యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ నాలుగింతలు దిగుబడి పెరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు, లారీలు, చెందాల్సిన అవసరం లేదని, అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని, కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు.కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 26843 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 4 వేల 626 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 27450 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 185 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.ఇదే సీజన్ లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయంగా లక్షా 32వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని, వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు.అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని, ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని, గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉ కావడన్నాయని, కావున రైతులు ఎలాంటి ఆందోళనలకు గురి కాకుండా గురికి కావద్దన్నారు,కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమా గురించి మా దృష్టికి వచ్చిందని, అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో ఇప్పటివరకు (239) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, విజయవంతంగా లక్ష్యం పూర్తి చేసి (74) కొనుగోళ్ల కేంద్రాల ద్వారా వద్ద కొనుగోలు పూర్తిచేసి కేంద్రాలను ముగించడం జరిగిందనీ, మిగిలిన కేంద్రాల ద్వారా త్వర త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేసి లక్ష్యం దిశగా జిల్లా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ పాత్రికేయుల సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, స్థానిక తాహసిల్దార్ కే కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో నేడు హజ్రాత్ సయ్యద్ బుర్హానుద్దీన్ ఔలియా రహ్మతుల్లాహి అలై ఉర్సు ఉత్సవలు..

## జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంఏ సలీమ్

వెల్దుర్తి, మే 19, (తెలంగాణ పత్రిక): 20-05-2025 మంగళవారము సాయంత్రం 5:30 గంటలకు జామే మస్జిద్ నుండి గ్రామ ప్రతి వాడ తిరుగుతూ గంధము ఊరేగింపు గా దర్గా దగ్గర వచ్చి సమర్పిస్తారు. రాత్రి 7 గంటలకు జల్సే అజ్మతే ఔలియా నాత్యా మహెఫిల్ కార్యక్రమం జరుగుతుందని యంఏ సలీమ్ తెలిపారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా ముస్లిం మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీమ్ మాట్లాడుతూ. ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథి హాజ్రాత్ సయ్యద్ షా అఫ్జల్ నూరుల్లా హోసేని హుసేనీ ఖాద్రి గారు (అఖిల భారత జామ్యాతుల్ మషాయఖ్ అధ్యక్షులు మౌలానా హమీద్ రష్యాని, అధ్యక్షులు ఆఖిల భారత తన్జీమే ఇన్సాహే మాషెర మౌలానా సయ్యద్ లియాఖతుల్లా హుస్సైనీ, మౌలానా ఫరూక్ అజీజ్, మౌలానా షౌకత్ రజా, సయ్యద్ ముజీబ్, మౌలానా వాజిద్ పాషా ఇంక ప్రసిద్ధి చెందిన గురువులు వచ్చి సూఫీ సిద్ధాంతలను వివరిస్తారు.ఈ కార్యక్రమం తర్వాత మౌలానా ఉ



మర్ ఫరూక్ గారి ఆధ్వర్యంలో నాతీయ మహెఫిల్ హజరు అవుతారని అన్నారు. 21-05-2025, బుధవారము నాడు ఉదయం 7గంటలనుండి అందావత్ సమూహిక భోజనాలు దర్గా యందు జరుగును. రాత్రి మహఫైల్ చిరగన్ దీపారాధన జరుగును ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఉమ్మిడి మెదక్ జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యం ఏ సలీమ్ గ్రామ ప్రజలు కోరారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి అంటూ చేసిన వినతిలను పట్టించుకోని అధికారులు

## బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

మందమర్రి మే 19 (తెలంగాణ పత్రిక ):ప్రభుత్వ భూములను కాపాడండి అంటూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతి పత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. చెన్నూర్ నియోజకవర్గం లోని మందమర్రి మండలం లో మందమర్రి శివారు సర్వేనెంబర్ 364 ఎకరం 30 గుంటలు, మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్ర చెరువు అభివృద్ధి కోసం, రైతుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి పై అధికారులకు, వినతి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల



జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిదాం...

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్...



వీర్నపల్లి తెలంగాణ పత్రిక మే 19: స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ పోరాట యోధులు,ప్రజా సమస్యలపై సమరశీల పోరాటం చేయడమే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు మనమిచ్చే నివాళి అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం సిపిఎం జెండా వద్ద సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి 40 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.... పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్ననాటి నుంచి అంటరానితనం కులవివక్ష అసమానతలను సహించేవారు కాదన్నారు. కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పృహ కలిగిన మంచి నాయకులు అన్నారు. పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు . మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలాంటి వ్యక్తి నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్,రాజేలయ్య, రమేష్,ప్రవీణ్, రాజయ్య,ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మార్గమే ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19:సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం యొక్క ప్రధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. నేడు నగరంలోని దుబ్బ రోడ్డులోగల ఇందూరు యువత స్వచ్చంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భరత లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొంత మంది ఉత్సవ వ్యక్తులకు ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి ఈ కేంద్ర నిర్వహణ భాద్యతను అప్పగించటం జరుగుతుందన్నారు ఒక్కో కేంద్రంలో 5 చొప్పున కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ ఉంటారని వివరించారు.ప్రధానంగా ఈ మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించుకుంటారు తగాదా పడే వ్యక్తులు నిష్పక్షపాత,తటస్థ మధ్యవర్తి ద్వారా ఐచ్ఛికంగా సహకరించుకుని వివాదాలు పరిష్కరించుకునే అవకాశం






ఉంటుందన్నారు అనంతరం ఇందూరు యువత స్వచ్చంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి %ఏ% సీనియర్ సివిల్ జడ్జ్ జి.ఉదయ్ భాస్కర్ రావ్ మరియు ఇందూరు యువత స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు సంస్థ ప్రతినిధులు ఇతర మధ్యవర్తిత్వ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా, దేశ ఐక్యతకు చాటుగా... రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా "తిరంగా యాత్ర"

## నేడు శంషాబాద్‌లో తిరంగా యాత్రకు రంగం సిద్ధం

హైదరాబాద్, మే 19(తెలంగాణ పత్రిక):పాకిస్తాన్ మద్దతుతో ముదుకొచ్చే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశమిచ్చింది. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత జవాన్లు ఉగ్ర స్థావరాలను నాశనం చేశారు. ఈ విజయానికి పునాది కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దృఢమైన నిర్ణయాలే. దేశ రక్షణలో భారత సైనికుల దిట్టమైన పాత్ర పట్ల దేశ ప్రజలంతా గర్విస్తున్నారు. ఈ సేవల్లో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించనున్నారు. మే 20వ తేదీ సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి యాత్ర ప్రారంభమవుతుంది. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు కృతజ్ఞతగా, యువతలో భావన పెంచే ఉ ద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. ప్రేమ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా, రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు. ఈ యాత్రలో యువత, మహిళలు, అన్ని వయస్సుల ప్రజలు భాగస్వాములు కావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్కటిగా నిలబడాలి. ప్రతి పౌరుడి భాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" అని నేతలు పేర్కొన్నారు.



# చేతిపంపులకు జీవం పోసేనా

## - వెంగళరావు కాలనీ ప్రజలకు నీటి ఎద్దడితో నరకయాతన - ఉన్నత అధికారులను ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం




కొత్తగూడెం ఆర్ సి మే 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండల వ్యాప్తంగా ఎండలు మండిపోతున్న తరుణంలో ప్రజలు తాగునీటి కోసం నానా తండాలు పడుతున్నారు. తుంగారం గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీళ్లు గ్రామాల్లో అంతంత మాత్రంగానే అందుతున్న పరిస్థితి ఉ ండగా మరొకవైపు గ్రామాల్లో ఉన్న చేతి పంపులు మరమతులకే నోచుకోకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేసాయి చేతి పంపులు మౌనంగా మారిపోయిన వైనంపై గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు చేతిపంపు పై కనీస శ్రద్ధ చూపకపోవడం అనే పాతబడిన అర్థం లేని కారణాన్ని ముందు ఉ ంచడం గ్రామస్తులకు తీవ్ర నిరసకు కలిగిస్తుంది ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలోనూ నిర్లక్ష్యమేనా వారానికి ఒక్కసారి మిషన్ భగీరథ నీరు అందడం వల్ల దాహార్తి భరించలేని స్థితి ఏర్పడింది పెరుగుతున్న సమయంలో రోజు అందాల్సిన నీరు ఇలా అప్పుడప్పుడు రావడం ఆందోళనకరంగా మారింది రిపేర్ "సారు" కూడా కనిపించడం లేదు చేతి పంపులు చెడిపోయిన చోట్ల రిపేర్ మెకానిక్ కూడా అందుబాటులో లేకపోవడం ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తుంది చేతిపంపులను బాగు చేయమని గ్రామస్తులు అధికారుల్ని అర్జించుకుంటున్న స్పందన లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఈ పరిస్థితి ప్రశ్నిస్తూ పలు గ్రామాల్లో ప్రజలు స్థానిక నాయకులను పంచాయతీ అధికారులను నిలదీశారు. విజ్ఞప్తి"మా తాగునీటి కష్టాలు ఓపికల స్థాయిని దాటిపోయాయి కనీసం బాగుచెయడంచి వెంటనే ప్రత్యేక మెకానిక్ ను నియమించి అన్ని గ్రామాల్లో రిపేర్లు చేయాలి అంటూ ప్రజలు అధికారుల్ని వేడుకుంటున్నారు గ్రామాల్లో పరిస్థితి దారుణంగా మారింది. గ్రామంలో మరింత తీవ్రంగా ఉండగా కొన్నిచోట్ల చిన్నారులు వృద్ధులు, గుంటల తరబడి నీటి కోసం ఎదురుచూస్తుండడం ఆవేదన కలిగిస్తుంది తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరో మేరకు దారితీసే అవకాశం ఉందంటూ ప్రజలు హెచ్చరిస్తున్నారు. అధికార యంత్రం కనీసం మానవ దృష్టితో స్పందించి వెంటనే చేతి పంపులకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలకు తాగునీటి కష్టాల నుంచి ఉపశమనం కల్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఎండ తీవ్రతకు ముందు చర్యలు చేసుకుంటే మేలు ఇప్పటికైనా అధికార యంత్రం చురుగ్గా స్పందించి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

# కొరటికల్ విద్యుత్ నియంత్రికకు కంచె ఏర్పాటు చేయాలి

మామడ మండల్ రిపోర్టర్ మే 19( తెలంగాణ పత్రిక)మామడ మండలం కొరటికల్ గ్రామంలో ప్రధాన కూడలి వద్ద విద్యుత్ నియంత్రికకు కంచెను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఈ గ్రామంలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ నియంత్రికకు కంచె లేనందున పశువులకు మేత వెళ్లే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని అదే విధంగా వాహనదారులకు గ్రామ ప్రజలకు ప్రమాదం జరగవచ్చునని గ్రామస్తులు పేర్కొన్నారు దీనిని విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ నియంత్రికకు కంచె ఏర్పాటు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు అదే విధంగా కొరటికల్ గ్రామానికి చెందిన మామడ మండల్ అన్నారం చెరువు కట్ట రోడ్డు అధ్వానంగా మారింది చెరువు కట్ట కింద ఉన్న పొలాల్లోకి వెళ్లడానికి రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉందని రైతులు వాపోతున్నారు వారు పండించిన పంటను తీసుకురావడానిక రోడ్డు





సౌకర్యం సరిగా లేక పోవడం వలన రైతులు ఆవేదన చెందుతున్నారు ఈ చెరువు కట్ట రోడ్డుని బాగు చేయాలని రైతులు గ్రామస్తులు తదితరులు కోరారు

# జూన్ 8న పసుమర్తి ప్రమాణస్వీకారం

**- ముఖ్య అధితిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు**

**- ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం**



కల్లూరు మే19(తెలంగాణ పత్రిక)పట్టణ పరిధి హిమాలయ రెస్టారెంట్లో ఆదివారం కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా కల్లూరు పట్టణ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా జూన్ 8వ తారీఖున కల్లూరు పట్టణంలో నిర్వహించు ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హాజరవుతున్న నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మీయ సమ్మేళనంలో పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 19 ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు సిరికొండ గ్రామంలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఎన్రోల్మెంట్లో భాగంగా ఇంటింటికి తిరిగి విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రుల అవగాహన ను కల్పించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా నిలిచాయని, విద్యార్థుల్లో గుణాత్మకమైన విద్యను సాధించడానికి ఉపాధ్యాయులు నిరంతరం శిక్షణను పొందుతూ ఆటపాటల ద్వారా ఉల్లాస భరితమైన తరగతి గదిని నిర్మిస్తున్నారని మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ తెలిపారు ఎక్స్ ఎంపీపీ శ్రీ లింబాద్రి మాట్లాడుతూ మన ఊరి పాఠశాలలను కాపాడుకోవాలని తల్లిదండ్రులు కోరారుఎక్స్ పాఠశాల చైర్మన్ శ్రీ జలంధర్ మాట్లాడుతూ ప్రభుత్వము అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు ట,వివిధ పార్టీల



నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రవికుమార్ చంద్రశేఖర్ రావు,అనిత, విజయ , కవిత, శ్రీనివాస్ ,అశోక్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత ,భవాని ,విష్ణు మహేందర్ రావు , తక్కలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ , భారతి ,జయలక్ష్మి ,అంబటి రవి,మహేష్,రమేష్ ,కాంప్లెక్స్ సిఆర్పి విజయ్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు

# యశ్వంత్ నాయుడు,అతని గ్యాంగ్‌ను కఠినంగా శిక్షించాలి

**- అట్రాసిటీ కేసు పెట్టి జైలుకునంపాలి**

**- దళిత సంఘాల డిమాండ్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని ఒక కళాశాలలో బీటెక్ చవుతున్నా జేమ్స్ అనే దళిత విద్యార్థి పై ఇదే కళాశాలలో చదువుతున్న అగ్రవర్ణానికి చెందిన యశ్వంత్ నాయుడు, అతని గ్యాంగ్ ఆకారాణంగా, విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయ పరిచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘాల నాయకులు పేర్గొన్నారు.బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రోజు రోజుకు దళితులపై అగ్రవర్ణాల దాడులు పెరుగుతున్నాయని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ అన్నారు.విద్యార్థి దశ లో చాలా మంది నిరుపెద దళిత విద్యార్థులు దాడులకు బలవతీలున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్య అభ్యసించే దళిత విద్యార్థులు శారీరకంగా,మానసికంగా సరిగ్గా చదువుకోలేకుండ పోతున్నారని పెర్గొన్నారు.ఇలాంటి సంఘటనలు



జరగకుండా చర్యలు తీసుకోవాలసిన పోలీసులు కనీసం స్పందించడం కూడా లేదంటే వారు ఎవరికి న్యాయం చేయ గలరో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.ఇక పై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఐ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, ఎస్ ఎస్ డి జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్,కార్యదర్శిప్రతాప్,నాయకులువిలాస్,రమేష్చింటూ,పొంచాలు,, శివాజీ,దిలాజీ,మారుతి.చంద్రామని,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి.ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి, ప్రతినిధి మే 19 ( తెలంగాణ పత్రిక) ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27 గుంటల భూమి మాజీ సర్పంచ్ఆకులగట్టయ్యఅక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగాతహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలుతీసుకోవాలన్నారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

**- పుచ్చలపల్లి సుందరయ్య కు ఘనంగా నివాళులు.**

**- పండ్ల పంపిణీ కార్యక్రమం.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో జాతీయ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం జెండా ఎగరవేయడం జరిగింది.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, గొప్ప అభ్యున్నతవాది, మానవత విలువల కూడిన ఆదర్శవాది. తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య. తన పూర్తి జీవితకాలం పేద, అట్టడుగు, దళిత బడుగు బలహీన వర్గాలకై జీవితం అంకితం చేసి, రాజకీయపరంగా తన వ్యక్తిగత దాంపత్య జీవితంలో పిల్లలు పుడితే పేద ప్రజలకు ఎక్కడ దూరం అవుతానో అనుకొని తన శ్రీమతిని ఒప్పించి మనకు పిల్లలు వద్దని ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాల పిల్లలే మన పిల్లలు అని భావించిన గొప్ప ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, తల్లిదండ్రుల నుంచి తనకు వారసత్వం కింద వచ్చిన వందఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి. అలాగే రాజకీయాల్లో అత్యున్నత విలువలుగాంచిన మహోన్నత నేత, ఆ రోజుల్లో పార్లమెంట్ మెంబర్ గా , ఎమ్మెల్యేగా,కొనసాగిన సమయంలో ప్రజల సమస్యలే ధ్యేయంగా నిరాడంబరంగా సైకిల్ మీదనే అసెంబ్లీకి,పార్లమెంటుకు



వెళ్లిన గొప్ప ఆదర్శమూర్తి సుందరయ్య . కానీ నేటి రాజకీయాల్లో డబ్బు, అధికార దర్పణం చూసుకొని ప్రజలను పీడిస్తున్న నేటి రాజకీయ వ్యవస్థలో, మరి అటువంటి వ్యక్తి ఈరోజు రాజకీయాల్లో లేకపోవడం చాలా దురదృష్టకరం. మరి నేటి యువత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఆశయాలకు అనుకూలంగా యువత కమ్యూనిజం వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా పిలుపును ఇస్తూ మండల కేంద్రంలో కామ్రేడ్ సుందరయ్య కి,ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మరియు కార్మిక సోదరులు రాజనర్సు, పెగ్గార్ల శంకర్, పొత్తూరు నరసయ్య, అంజయ్య, జగన్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ డబ్బుల కోసం దారుణంగా హత్య యత్నం చేసిన ఇద్దరు నిందితులు...

**- ఇలాంటి కఠినమైన శిక్షల వల్ల నేరాల శాతం తగ్గుముఖం పడుతుంది.**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్రావు.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 19 :-ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం లోని బోరిగాం గ్రామము శివరాత్రి రోజున నర్సమ్మ (50), తేది 20.04.24 రోజు అర్థ రాత్రి 2 గంటలకు ఇద్దరు నిందితులు 1. బొర్రా విజయ్ కుమార్ 2 షేక్ మీనాజ్ హైమద్ లు, నర్సమ్మ ఇంటికి వచ్చి తలుపు కొట్టి లేపి ఆమెకు కు వచ్చిన ఉపాధి హామీ డబ్బులు ఇవ్వుమని అడగగా డబ్బులు ఇవ్వనందున విజయ్ కుమార్ నర్సమ్మ చేతులు పట్టుకొనగా షైక్ మీనాజ్ తనదగ్గర ఉన్నా కత్తి తో మెడ కోస్తుండగాఆమె కేకలు వేసింది. కేకలు వినిపించడం వల్ల చుట్టూ పక్కవాళ్లు అక్కడికి రావడం గమనించి ఇద్దరు పారిపోయారు, నరసమ్మ ఆస్పత్రి నందు చికిత్స తీసుకొని ప్రాణాపాయం నుండి బయటపడింది. దీనికిగాను,అప్పటి ఇచ్చోడ ఎస్ఐ జి. నరేష్ ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ కింద కేసు నమోదు చేసుకుని, కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ జి పండరి మరియు కోర్టు డ్యూటీ అధికారి బి.రవీందర్ రెడ్డి లు 10



మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పి పి ఎం మధుకర్ నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పును వెలువరిస్తూ ముద్దాయిలకు ఇద్దరికి ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఒకొక్కరికి ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి జి పండరి తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో మరియు జిల్లా పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# వీడీసీ నిర్వాహకులపై కేసు నమోదు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 19 :- ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్, తెల్ల కల్లు దుకాణం నిర్వహించుటకు వీడీసీ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో 1. కనక రమణయ్య 2. ఎర్రం ప్రభాకర్ 3. ఎర్రం అశోక్, 4. ఇటికల భూమన్న ఇంకా కొంతమంది వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా వేలంపాట నిర్వహించి కల్లు దుకాణం కు మూడు లక్షలు అలాగే బెల్ షాప్ నడుపుకోవడానికి 3 లక్షల 90 వేలు వేలంపాట పెట్టినారు ఐతే ఈ వేలంపాటలో అదే గ్రామానికి చెందిన గోపు రామన్న పాడుకోవడం జరిగింది. ఇట్టి సంఘటనపై వీడీసీ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా సరే నిబంధన విరుద్ధంగా చట్ట




వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా లేదా ప్రోత్సహించినా వారిపైన కేసులు పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మల్లాపూర్ లో జీలుగు విత్తనాల పంపిణీ

**- పచ్చిరొట్ట ఎరువులతోనే పొలం దిగుబడి వ్యవసాయ అధికారిని లావణ్య**

మల్లాపూర్ మే 19 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వ్యవసాయ సహకార సంఘం లో సబ్సిడీ ద్వారా వచ్చిన జీలుగు విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డుతో వచ్చి సబ్సిడీపై జీలుగు విత్తనాలు తీసుకోగలరు. జిలుగు విత్తనాలు వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ మరియు ముత్యంపేట్ చిట్టాపూర్ డి సి ఎం స్ మొగిలిపేట లో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గజానంద్ వినీత అనిల్ వంశీ పిఎసిఎస్ చైర్మన్ నర్సారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య కిసాన్



సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి రైతులు నల్ల రాజన్న ఇట్టేడి నారాయణ లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిరిపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# గోలేటి 1ఎ ను త్వరగా ప్రారంభించాలి



**- ఎమ్మెల్యే కోవలక్ష్మి**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):టెండర్లు పూర్తిచేసిన గోలేటి 1 ఎ గని నీ త్వరగా ప్రారంభించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు . సోమవారం రోజు హైదరాబాదులోని సిఎండి కార్యాలయంలో సింగరేణి సిఎండి బలరాం నాయక్ ని ఎమ్మెల్యే కోవలక్ష్మి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం సిఎండీ తో పలు సమస్యలను గురించి మాట్లాదారు. గోలేటి1%ూ% టెండర్ అయి ఉన్న ఓపెన్ క్యాస్ట్ క్వారీని త్వరగా ప్రారంభించాలని, దీంతో ఉద్యోగ ల సంఖ్య పెరిగి ఏరియా అభివృద్ధి అవుతుందని సిఎండి ని ఎమ్మెల్యే కోవా లక్ష్మి కోరారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలీ



**-ప్రజావాణికి 104 ఫిర్యాదులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశము లో భాగంగా శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు



తెలంగాణ పత్రిక 19 జహీరాబాద్ నూతన గృహప్రవేశము లో భాగంగా శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖమని అవధూత గిరి మహారాజు గారు మహా మండలేశ్వర్ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మారాజు గారు మరియు శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు గారు డీలర్ కృష్ణ వేణుగోపాల్ రెడ్డి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి: ఏబీవీపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19: ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులు పెంచడాన్ని నిరసిస్తూ,స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సోమవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తోందని,ఇప్పటికే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాక ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. అయినప్పటికీ ఇంకా ఫీజులను పెంచుతూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్,నగర కార్యదర్శి బాలకృష్ణ,యోగేశ్, సిద్ధు, హేమంత్,రంజిత్, దుర్గాదాస్,రాజకుమార్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసిన డిజిపి(పర్సనల్)...







**- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) డా అనిల్ కుమార్ ఐపిఎస్**

**- జిల్లా పోలీసు కార్యాలయం నందు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి**

**- జిల్లా నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వ్యవస్థను మరింత ప్రతిష్ట చేయాలి.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 19 :-జిల్లాలో ఉన్న శాంతిభద్రతల సమస్యలను, జిల్లా లో ప్రస్తుతం ఉన్న కేసుల వివరాలు, నూతనంగా అమలు చేస్తున్న విధానాలు, జిల్లా క్రైమ్ పై పూర్తి సమాచారాన్ని తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన డిజిపి(పర్సనల్) డాక్టర్ అనిల్ కుమార్ ఐపిఎస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పోలీసు సిబ్బంది గౌరవ వందనాలు సమర్పించి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. మొదటగా పోలీసు ముఖ్య కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బంది పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి దేశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిజిపి (పర్సనల్) మాట్లాడుతూ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎలాంటి పెండెన్సీ లేకుండా కార్యాలయ ఫైల్స్ ను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో సోషల్ మీడియా నందు జరిగే వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్ ప్రతి ఒక్క సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను మరియు ఝూన్జాయి ఇలాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టే విధంగా ఖచ్చితమైన ప్రణాళికను అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో జరుగుతున్న ప్రస్తుతం ఉన్న శాంతిభద్రతల సమస్యలను మరియు జిల్లాలో నూతనంగా అమలు చేస్తున్న విధానాలు అనగా ఆదివాసులకు ప్రజలకు సమర్ క్యాంపులు, చిన్నపిల్లలకు ప్రత్యేకంగా చిల్డ్రన్ పార్కులు, సైబర్ క్రైమ్ ను అడ్డుకోవడానికి ప్రతి గ్రామంలో సిఐ స్థాయి అధికారితో వారానికి నాలుగు రోజులపాటు వివిధ గ్రామాలలో అవగాహన చేస్తూ ప్రజలన చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యేకంగా హైవేలపై రాంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం, సూచిక బోర్డులను పెంచడం, ప్రమాద స్థలాలలో జిగ్జాగ్ పద్ధతిని ఉపయోగించడం లాంటివి జరుగుతున్నాయని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసు వ్యవస్థ ద్వారా సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని గ్రామస్థాయిలో ఎలాంటి సంఘటన జరిగిన జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలిసే విధంగా పటిష్టమైన చర్యలను చేపట్టిన తెలిపారు. దొంగలను నేరాలను అరికట్టడానికి రాత్రి సమయాలలో గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాటిని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరగకుండా ఆపరేషన్ ఛబుత్ర ను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలం మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేకంగా డ్రైవర్లు ఏర్పాటు చేసి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జరిగిన నేనాలను పసిగడుతూ సరైన సమయంలో పరిశోధన చేస్తూ దొంగతనం పట్టుకోవడంలో నేరాలను నియంత్రించడంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సరైన విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, జిల్లాలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు స్క్రూటీని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లపై సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుల స్క్రూటీని ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు.బ్యాంకులలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95% పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నందున అందుకు కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల దరఖాస్తులను నోటీసులు ఇచ్చి తెలపాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు.ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవోల ద్వారా గుర్తించి డి ఆర్ డి ఓ ద్వారా చేయూతని ఇప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని, వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించుకోవచ్చు అని క్యూరింగ్ కు అవకాశం ఉంటుందన్నారు.పునాదిలో ఉంటే గుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలు ఉత్పన్నమవుతాయన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని సత్వరమే పరిష్కరించాలని,అలాగే ప్రజా పాలనలో కూడా సుమారు 30 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.లారీల కొరత సృష్టిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెడతామన్నారు. వారం రోజులపాటు అధికారులు అశ్రద్ధ చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెడ్పిసిఈఓ శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంద ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జీలుగ విత్తనాలను పంపిణీ

**- ఏఎంసీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య**

వర్ధన్నపేట, మే 19 (తెలంగాణ పత్రిక)పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ విత్తనాలను వాడుకొని భూమి సారాన్ని పెంచుకొని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోని పంట దిగుబడిని పెంచుకోవాలి వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామములో అగ్రో రైతు సేవ కేంద్రములో మోటపోతుల శ్రీనివాస్ షాప్ లో పచ్చిరొట్ట ఎరువు జిలుగ విత్తనాల పంపిణీని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య , పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం లాంచనంగా ప్రారంభించారు.అనంతరం ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య , పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య,,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం లు విలేఖర్లతో మాట్లాడుతూ...ఈ వానకాలం 2025-26 పంట సీజన్కు గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50% సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వానకాలం పంట సీజన్ కు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి మండలంలోని అన్ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుంది.పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం వలన జీలుగు విత్తనాలు భూమికి నత్రజని మరియు ఇతర పోషకాలను అందిస్తాయి.తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయి.50% సబ్సిడీ తర్వాత 30 కిలోల బ్యాగు ధర రైతుకు రూ.2138/- అవుతుంది, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.రెండున్నర ఎకరాల వరకూ వరి సాగు చేసే రైతులకు ఒక్క బ్యాగు జీలుగు విత్తనాలు, ఆపైన సాగు చేసే వారికి రెండు బ్యాగులు అందించబడుతాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను సకాలంలో పొందగలరనిరైతులు పచ్చిరొట్ట ఎరువు జీలుగు విత్తనాలను పొందేందుకు తమ పట్టాధార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి వారి నిర్ధారణ పొందిన అనంతరం



విత్తనాలను పొందవచ్చని రైతులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూమి సారవతాన్ని పెంచుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య, ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు,సిపిఐ పార్టీ నాయకుడు యాదగిరి,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో నకిలీ విత్తనాలు జోరు...

**- లైసెన్స్ లేని దుకాణాలు విత్తనాలు విక్రయాలు..**

తెలంగాణ పత్రిక మేబి19తల్లాడ:మార్కెట్లో నకిలీ విత్తనాలు జోరు రైతన్న ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే టయానికి విత్తనాలు పెట్టిన తర్వాత అవి మొలకెత్తక పోవడంతో రైతన్న కష్టం వర్ణ తీర్ధం పంటల సీజన్ దగ్గరవుతున్నందున మార్కెట్లోకి అనేక రకాల నకిలీ విత్తనాలు రావడం జరుగుతుంది. నకిలీ విత్తనాల వల్ల రైతులు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది కొన్ని కంపెనీలు రైతుల ఇంటి దగ్గరకు వచ్చి బుకింగ్ పేరుతో నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించడం జరుగుతుంది రైతులు గమనించి లైసెన్స్ కలిగి ఉన్న కంపెనీ విత్తనాలు మాత్రమే తీసుకో గలరు



# కార్యాలయాలు సరే సిబ్బంది జాడేది మరి !




**- గ్రామాలలో తెరుచుకొని కార్యాలయాల తలుపులు ?**
**- కేవలం గుమ్మస్తాలతోనే రోజులు గడిపేస్తున్న పంచాయతీలు**
**- పంచాయితీ కార్యదర్శి రాక కుంటుపడుతున్న పారిశుద్ధ్యం !**
**- వివిధ కారణాలతో ఆఫీస్ కి డుమ్మా కొడుతున్నారంటూ ఆరోపణలు**
**-పల్లెల్లో కనిపించని పంచాయతీ కార్యదర్శులు**

అశ్వరావుపేట మే 19 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఉన్న పంచాయితీలు అలంకరణ ప్రాయంగా తప్ప కార్యదర్శులతో కనిపించిన దాఖలా లేవంటూ గ్రామాలలో పలు విమర్శలకు దారితీస్తున్నాయి. కొన్ని పంచాయితీలు తలుపులు పనివేళలో మూసుకున్న దృశ్యాలు మనకు కనిపిస్తున్నాయి. మరికొన్ని పంచాయితీలు అయితే గుమ్మస్తాలతోనే రోజులు గడిపేస్తూ కాలయాపన జరిగిపోతుంది. కార్యదర్శి రాకపోవడంతో పారిశుద్ధ్యం సైతం పడకేస్తుందని చెప్పుకోవచ్చు. వివిధ కారణాలతో ఆఫీసులకు రాకుండా వారి సొంత పనులను పై దృష్టి పెట్టడమే తప్ప పల్లెలో పంచాయతీ కార్యదర్శులు కనిపించే పరిస్థితి లేదంటూ భారీ స్థాయిలో గ్రామాలలో విమర్శలు లేకపోలేదు. కొన్నిచోట్ల అయితే ఒకటి రెండు గంటలు మాత్రమే కార్యాలయాల్లో కార్యదర్శులు ప్రత్యక్షమవడం తదుపరి గుమ్మస్తాలకు సమాచారం ఇచ్చి వాళ్ళ సొంత పనులపై తరలి వెళుతున్నారని వాదనలు లేకపోలేదు. ఇటువంటి పరిస్థితుల వల్ల ఆయా పంచాయితీ




గ్రామాలలో అనేక సమస్యలు కార్యదర్శుల వల్ల ఆగిపోయే ప్రమాదం ఉంటుందని దీనివల్ల సదరు ధ్రువీకరణ పత్రాలు సైతం నెలల కొద్ది గడిపే పరిస్థితి ఉందంటూ ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణం మున్సిపాలిటీ ఆదేశాలు రావడంతో చుట్టుపక్కల ఉన్న గుర్రాల చెరువు, పేరాయి గూడెం, పేట, మాలపల్లి, దొంతుకుంట. వంటి గ్రామాలు మున్సిపాలిటీ కావడం పట్టణానికి అతి సమీపాన ఉండటం ప్రభుత్వ కార్యాలయాలు సైతం అందుబాటులో ఉండటంతో కార్యదర్శి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తుంది.! కానీ మండలంలో ఉన్న మిగిలిన గ్రామాలు సుమారు 27 గ్రామాలు లో 5 లేక 6 పంచాయితీ కార్యదర్శులు తప్ప మిగిలిన వారు కార్యాలయాల్లో కనిపించిన దాఖలాలు లేవంటూ దీనివల్ల గ్రామాలలో కార్యదర్శిల ఆధ్వర్యంలో కలిగిన పనులకు ఆటంకం కలుగుతుందని కేవలం పంచాయితీ కార్యాలయాలు గుమ్మస్తాలతోనే కాలయాపన కొనసాగుతున్నారే తప్ప కార్యదర్శి సరైన సమయానికి ఉండే పరిస్థితి లేదని క్లిష్ట పరిస్థితుల్లో గుమ్మస్తాలు సమాచారం ఇవ్వటంతో అప్పుడు మాత్రమే ప్రత్యక్షమవుతున్నారే తప్ప ఫుల్ టైం గా ఏ పంచాయితీ కార్యాలయంలో ఉండటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### కొన్ని పంచాయతీలకు కొందరే ఇన్చార్జీలు !...

అశ్వరావుపేట మండలంలోని 31 పంచాయతీలు కలిగి ఉన్నాయి వీటిలో నాలుగు పంచాయితీలు మున్సిపాలిటీ అనుసంధానం కావటంతో కేవలం 27 పంచాయితీలు మాత్రమే ఉండటం ఏడు పంచాయితీలు అధికారులు లేకపోవడంతో కొన్ని పంచాయితీలో ఉన్న కార్యదర్శులకు ఇన్చార్జులుగా బాధ్యతలు ఇవ్వటం జరిగింది అటువంటి సందర్భంలో కార్యదర్శులకు అదనపు బాధ్యతలు కావడంతో మరింత భారంగా మారటం బాధాకరమే అయినప్పటికీ పంచాయితీ కార్యాలయాల్లో కేవలం గుమ్మస్తాలు మాత్రమే కార్యనిర్వహణ బాధ్యతలు కొనసాగించడం కోస మెరుపు. మండల పరిధిలోని అనంతారం, గాండ్లగూడం, జమ్మిగూడెం, కేసప్పగూడెం, నారావారి గూడెం, రామన్నగూడెం, వినాయకపురం. గ్రామాలలో అధికారులు లేకపోవడంతో వివిధ పంచాయతీలకు సంబంధించిన అధికారులను ఇన్చార్జిలుగా ప్రభుత్వ నియమించడం జరిగింది. దీంతో పంచాయతీలలో ఫుల్ టైం విధులు నిర్వహించాల్సిన కార్యదర్శులు కొంతసేపు ఓ పంచాయతీలో కొంతసేపు మరో పంచాయతీలో విధులు నిర్వహించటం జరుగుతుందని గ్రామస్తులు మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

### కార్యాలయాల్లో లేకపోవడం మీటింగులే ప్రధాన కారణమా !...

పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వెళ్ళగా కార్యదర్శి కనిపించకపోవడంతో బదులుగా గుమ్మస్తాలే ప్రధాన పట్టణంలో కార్యక్రమాలకు సంబంధించిన సమావేశాలు కానీ మీటింగ్లు కానీ ఉండటం దానికి హాజరయ్యారని తెలపటం వంటి సాకులు నిత్యం ప్రజలకు ఎదురవుతున్నాయని అందువల్లనే కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం చిన్నాచితక పనులకు వారు వచ్చేదాకా ఎదురు చూడటం సర్వసాధన అవుతుందని అశ్వరావుపేట మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారుఇట్టి విషయంపై అశ్వరావుపేట మండల పరిషత్ అధికారి (ఎం పి ఓ) సీతారామరాజును చరవాణి ద్వారా వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందన కరువైంది

## పచ్చి రొట్టె విత్తనాలపై సబ్సిడీ అని చెప్పి రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



వర్ధన్నపేట, మే 19 (తెలంగాణ పత్రిక) రైతులు భూసారం పెంచుకోవడం కోసం అందించే పచ్చి రొట్టె విత్తనాలను గత సంవత్సరం 30 కిలోల బ్యాగును 1200 రూపాయలు అందించిన ప్రభుత్వం ఇప్పుడు 2130 రూపాయలకు అందిస్తూ 50 శాతం సబ్సిడీ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం ఏ రకంగా సమంజసం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ శాఖ మంత్రిని ప్రశ్నించారు. గత సంవత్సరం అందిన ధర కంటే రెండు రేట్లు ధర పెంచి వాటిని రైతులకు అందిస్తూ సబ్సిడీ కింద జీలుగు విత్తనాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుందో చెప్పాలని అడిగారు. రైతులను మోసం చేస్తూ సబ్సిడీ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఉన్నదరను పెంచి దాన్ని సబ్సిడీ కింద అందిస్తున్నామని కంపెనీలకు లాభం చేయడం వల్ల మంత్రులు కమిషన్లు తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల ఓ మంత్రి మాట్లాడుతూ కమిషన్ తీసుకొనే మా మంత్రులు ఫైల్ మీద సంతకం చేస్తారని నేను మాత్రం తీసుకోనని బాహాటంగా చెప్పిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారు ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి కమిషన్లు తీసుకొని జీలుగు విత్తనాల మీద ధర పెంచి కమిషన్ తీసుకుంటున్నారా రైతులను ఆదుకోవడం పోయి నష్టపరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని ఇప్పటికైనా రైతుల బాధలను పట్టించుకోని రైతులకు లాభం చేకూరే విధంగా ప్రభుత్వం పని చేయాలని లేదంటే రైతుల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## సోషల్ మీడియాలో గ్రూపు అడ్మిన్లు జాగ్రత్త వహించాలి



**- ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలి**
**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పెట్టినట్లయితే గ్రూపు అడ్మిన్ పై కేసు నమోదు చేయబడుతుందని , గ్రూప్ అడ్మిన్ జాగ్రత్తగా వహించాలని. తప్పుడు సమాచారాలను షేర్ చేస్తే సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ల పై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సై సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కరానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. శ్రీ డివి శ్రీనివాస రావు తెలియజేశారు.

## శ్రీ మహంత్ మహేంద్ర దాస్ మహారాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన



**- సిర్పూర్ శాసనసభ్యులు డా. హరీష్ బాబులి**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక): హైదరాబాద్ నగరంలో లవకుశ జన్మభూమి క్షేత్ర ట్రస్టు, అయోధ్య అధ్యక్షులు శ్రీ మహంత్ మహేంద్ర దాస్ జీ మహారాజ్ ని మర్యాదపూర్వకంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కలిశారు.ఈ సందర్భంలో మహేంద్ర దాస్ జీ మహారాజ్ అయోధ్య, బృందావనంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించారు.సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సనాతన హైందవ ధర్మ పరిరక్షణ కోసం మహారాజ్ చేస్తున్న కృషిని శ్లాఘించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు...

**- అనర్హులను ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దు**
**- అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచన**

కరీంనగర్ టౌన్,మే19(తెలంగాణ పత్రిక)అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో 60 మంది లబ్ధిదారులకు రూ.15.49 లక్షల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తొలి ధపా జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో విడుతలో తప్పకుండా వారికి చోటుదక్కుతుందన్నారు. ఈ విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఎవరూ కూడా పుకార్లు నమ్మొద్దన్నారు. ఇదే క్రమంలో అధికారులు కూడా అర్హులనే లబ్ధిదారులకు ఎంపిక చేయాలని, అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే ఆర్థిక సహాయాలను ఏ మాత్రం జాప్యం లేకుండా చెక్కులు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఆర్థిక సహాయాల మంజూరు, చెక్కుల పంపిణీని వేగవంతం చేశామని, ఇప్పుడు 15రోజులకోసారి చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక లేమి సమస్యలను ప్రజలు ముఖ్యంగా రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో బృహత్తరమైనదని,ఇప్పటివరకు దొడ్డు బియ్యం తిన్న ప్రజలు సన్నబియ్యంతో నాలుగు వేళ్ల నోట్లోకి వెళుతునందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈనెల 23న శంకరపట్నం మండలంలోని తాడికల్, ఆముదాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి,



గట్టు తిరుపతి, బండారు తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఖాజామొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో శ్రీ వాలీ సుగ్రీవాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.అనంతరం కన్నాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు తీర్థప్రసాదాలతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత విగ్రహ ప్రతిష్ట..

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ఉన్న శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్ర సంఘంలో సోమవారం ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ స్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు శాస్త్రక్తంగా నిర్వహించారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించే చివరగా సామూహిక మార్చిన మహా పూర్ణాతి అనంతరం మహా దాశీర్వచనం కార్యక్రమాలు ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ గత 100 సంవత్సరాలు నుంచి మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆర్యవైశ్య సత్రంలో ఉచిత అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అప్పటినుంచి నేటి వరకు కూడా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్య కుటుంబాల దాతల సహకారంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



జరిగిందని తెలియజేశారు రానున్న రోజుల్లో సత్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్ర కమిటీ అధ్యక్షులు మా శెట్టి వెంకటేశ్వర్లు( బుజ్జి) గౌరవాధ్యక్షులు వెంపటి మధుసూదన్ రావు. ప్రధాన కార్యదర్శి గెల్లి విద్యాసాగర్. ఉపాధ్యక్షులు కొత్త కాశీ విశ్వనాథం చల్లా ప్రకాష్ రావు



ఓరుగంటి నరసింహారావు. కోశాధికారి కన్నెగండ్ల రంగయ్య. కార్యదర్శులు వంగవీటి వేణుగోపాలరావు. సుధా కాశీ కృష్ణమూర్తి. కొత్త ఆదినారాయణ,ఆలయ ధర్మ కర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లి రావు, కుక్కడుపు రామారావు, మాశెట్టి అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎంఎల్ఏ సంజయ్

మే 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారానాని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్.సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 24,000 ప్రభుత్వ పాఠశాలలలో 21 లక్షల పిల్లలకు ఉదయం వేళలో విద్యార్థులకు పోషక ఆహార పానీయం (రాగి జావ) పంపిణి చేయుటకు ఎం.ఓ.యూ కొరకై వినతి పత్రాన్ని అందజేశారు.ఆయన తో పాటు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బాధ్యులు ఊటూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# ఫాసిజం అంతమొందించడమే సుందరయ్యకు నిజమైన నివాళి..





**- సుందరయ్య జీవితం ఆదర్శం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

పినపాక, మే 19(తెలంగాణ పత్రిక)నేటి దేశంలో వేలునుకు పోతున్న ఫాసిజం ని అంత మన్నించడమే చల్లపల్లి సుందరయ్య నిజమైన నివాళి అని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు సోమవారం స్థానిక శ్రామిక భవనం లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం సుందరయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు. పూలమాల వేసి జోహార్లు అర్పించారు మడి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతరానికి సబ్బండ వర్గాలకు ఆదర్శ అన్నారు సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని అన్నారు సమాజంలోని కుల వ్యవస్థ అంటరానితనం చూసి చలించిపోయారన్నారు అసమానతలు లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారని ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని అన్నారు నేడు నిజం అరుదైన విషయంగా మారిపోయింది అబద్ధం అభివృద్ధి ముసుగేసుకుని ఆధునికతగాచలామనవుతుందన్నారు నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న వేళ సుందరయ్య లాంటి నేతలు అవసరం అన్నారు బహుళ జాతి కంపెనీలు రైతుల భూములను ఆక్రమించినప్పుడు విదేశీ పెట్టుబడును కార్మిక శక్తిని చరబడుతున్నప్పుడు ఆర్థిక శాసనాల పేరిట మానవ హక్కులు తుడచి పెడుతున్నప్పుడు సుందరయ్య జీవితం ఎనలేని బలం ఇస్తుందన్నారు ఎదురు తిరిగే తెగవనిస్తుందన్నారు ప్రపంచీకరణలో నలిగిపోతున్న స్థానిక జీవన విధానాలకు మతోన్మాదంలో మగ్గిపోతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య దారి చూపాడని అన్నారు ఓ ప్రత్యామ్నాయ విప్లవ శాస్త్రంగా స్ఫూర్తినిస్తాడన్నారు సత్యం కోసం జీవితాన్ని ధారపోసిన విశ్వ మానవ పతాకం అవుతాడని అన్నారు ఈ కార్యక్రమాలు సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు కొడిశాల రాములు సీనియర్ నాయకులుమండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న పిట్టల నాగమణి కొండ్రుగౌరీ కుంజా రాజు ఖతిజ బేగం సున్నం మల్లేష్ కోటయ్య ఎస్ వెంకట్రావు. తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ డైరెక్టర్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నర్సా రెడ్డి..

మామడ మండల్ రిపోర్టర్ మే 19( తెలంగాణ పత్రిక)మామడ మండలంలోని పొన్కల్, గ్రామానికి చెందిన నర్సారెడ్డి ఆత్మ డైరెక్టర్ గా నియమితులయ్యారు వారు సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు సన్మానించిన అనంతరం వారు తెలంగాణ పత్రికేయులతో మాట్లాడుతూ మామడ మండలంలో నలుగురికి ఆత్మ కమిటీ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు శ్రీహర్ రావు నియమించినందుకు వారికి కృతజ్ఞతలు సభ్యులు చెప్పడం జరిగింది రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ గెలిపిస్తామని సభ్యులు చెప్పడం జరిగింది అలాగే శ్రీహర్రావు వెన్నంటే ఉంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భుజంగ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సల్కం శేఖర్ మాజీ ఎంపీటీసీ లింగన్న, నల్ల లింగారెడ్డి, రఫీ, కళగిరి గంగారెడ్డి , శ్రీరామ్ రెడ్డి, రాజేందర్, సుదర్శన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం



మఠంపల్లి, మే 19(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లిలోని సి పి యం మండల పార్టీ కార్యాలయంలో సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్ మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, సి పి యం పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి, బడుగు బలహీన వర్గాల కోసం పరితపించిన నిస్వార్థ పరుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన సేవలను కొనియాడారు. మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొడిశెట్టి రాము, మాలోతు లచ్చు నాయక్, భూక్యా అంజయ్య, సాయమ్మ, సుజాత, ముత్యాలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం






**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా :- ప్రతినిధి మే 19 తెలంగాణ పత్రికప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా ఆమె స్వీకరించారు రైతు రుణమాఫీ, వైద్యం, విద్య, వ్యవసాయం, భూ వివాదాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల మంజూరు, పింఛను, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖలవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు అందించడంతో పాటు, సంబంధిత ఫైళ్లలో స్పష్టమైన రిమార్కులు చేర్చాలని ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రారంభించిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను నమోదు చేసి, వాట్సాప్ ద్వారా రసీదు పంపే విధానాన్ని అమలు చేశారు. జిల్లా లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలన, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక పెంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ డబ్బుల కోసం దారుణంగా హత్య యత్నం చేసిన ఇద్దరు నిందితులు

**- ఇలాంటి కఠినమైన శిక్షల వల్ల నేరాల శాతం తగ్గుముఖం పడుతుంది.**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్రావు**



. తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 19 :- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం లోని బోరిగాం గ్రామము శివరాత్రి రోజున నర్సమ్మ (50), తేది 20.04.24 రోజు అర్ధ రాత్రి 2 గంటలకు ఇద్దరు నిందితులు 1. బొర్రా విజయ్ కుమార్ 2 షేక్ మీనాజ్ హైమద్ లు, నర్సమ్మ ఇంటికి వచ్చి తలుపు కొట్టి లేపి ఆమెకు కు వచ్చిన ఉపాధి హామీ డబ్బులు ఇవ్వుమని అడగగా డబ్బులు ఇవ్వనందున విజయ్ కుమార్ నర్సమ్మ చేతులు పట్టుకొనగా షైక్ మీనాజ్ తనదగ్గర ఉన్నా కత్తి తో మెడ కోస్తుండగాఆమె కేకలు వేసింది. కేకలు వినిపించడం వల్ల చుట్టూ పక్కవాళ్లు అక్కడికి రావడం గమనించి ఇద్దరు పారిపోయారు, నరసమ్మ ఆస్పత్రి నందు చికిత్స తీసుకొని ప్రాణాపాయం నుండి బయటపడింది. దీనికిగాను,అప్పటి ఇచ్చోడ ఎస్ఐ జి. నరేష్ ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ కింద కేసు నమోదు చేసుకుని, కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ జి పండరి మరియు కోర్టు డ్యూటీ అధికారి బి.రవీందర్ రెడ్డి లు 10 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పి పి ఎం మధుకర్ నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పును వెలువరిస్తూ ముద్దాయిలకు ఇద్దరికి ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఒకొక్కరికి ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి జి పండరి తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో మరియు జిల్లా పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలకు రైతులు కారణం కావొద్దు..

**- రైతులు రోడ్ల పైన ధాన్యం ఆరపోయవద్దు%**

**%- రైతులు సహకరించకుంటే కేసులు తప్పవు..**

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి.**



హుజురాబాద్ మే 19 (తెలంగాణ పత్రిక)రైతులు రోడ్లపైన ధాన్యం అరబోయవద్దని, రైతులు సహకరించుకుంటే కేసులు తప్పవని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావద్దని రైతులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు రోడ్డుపై దాన్యం ఆరబోయకుండా సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపైధాన్యం నిల్వ చేయడంతో రాత్రివేళలో. వాహనదారులు అదుపుతప్పి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో రైతులు కల్లాల వద్ద ధాన్యాన్ని అరపోసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రైతులు రోడ్లపై ధాన్యం అరబోయకుండా సహకరించాలని కోరారు. ఎవరైనా రైతులు రోడ్లపై దాన్యం ఆరబోస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. రైతులపై పోలీసులకు గౌరవం ఉందని ఆ గౌరవాన్ని రైతులు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడికి జన్మనిచ్చిన వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి



వేములవాడ, మే,19, తెలంగాణ పత్రిక. వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 2వ సారి నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడుకి జన్మనిచ్చిన వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి.మొదటి సారిగా వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 16-8-2023 కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మనివ్వడం జరిగింది.మళ్ళీ ఇదే ఆస్పత్రిలో 2వ సారి కుమారుడికి జన్మనిచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి.ఈ సందర్భంగా సీనియర్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ అంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠ, బొడ్రాయి మహొత్సవాలు

**- భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత బొడ్రాయి, అంజనేయ స్వామి ప్రతిష్టాపన పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం:- మే 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, దుబ్బగూడెం గ్రామంలో రెండు రోజులుగా గ్రామ దేవత బొడ్రాయి, అంజనేయ స్వామి ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో రంగ రంగ వైభవంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఈ వేడుకలకు హాజరై ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. ఈ వేడుకలను గ్రామంలోని అన్ని వర్గాల వారు, కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవడం గొప్ప విషయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి.మాధవి లత**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 19 ( తెలంగాణ పత్రిక)జూన్ 14వ తేదీన సబ్ నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి. మాధవి లత తెలిపారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రదాత, హైదరాబాద్ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి/చైర్మన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, యాదాద్రి-భువనగిరి మార్గదర్శకాలకు అనుగుణంగా, ఈ అథారిటీ అన్ని సివిల్, క్రిమినల్ కాంపౌండబుల్, ప్రీ-లిటిగేషన్ విషయాల పరిష్కారం కోసం ప్రీ-సిట్టింగ్‌లను నిర్వహిస్తోందని తేదీ 14.06.2025న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ప్రతి కోర్టులో లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేస్తోందని, లోక్ అదాలత్ బెంచ్ లను ఉపయోగించుకోవడానికి వారి విషయాలను పరిష్కరించడానికి,శాంతియుతంగా, స్నేహపూర్వకంగా జీవించడానికి పట్టణ,గ్రామీణ ప్రతి మారుమూల గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ అథారిటీ వీడియో, ఆడియో క్లిప్‌ల ద్వారా 14.06.2025 వరకు జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులకు అవసరమైన సూచనలను జారీ చేయడం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేయడానికి వాట్సాప్ నంబర్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న ప్రజా చిరునామా వ్యవస్థ ద్వారా గ్రామస్తులందరినీ సమీకరించడానికి జాతీయ లోక్ అదాలత్ యొక్క ఆడియో క్లిప్‌ను 14.06.2025 వరకు ప్లే చేయడానికి వెంటనే చర్య తీసుకోవాలన్నారు.

# భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 18వ పట్టణ మహాసభ విజయవంతం







**- డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, ప్రధాన కార్యదర్శి మీసాల వీరబాబు,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.**

సూర్యాపేట జిల్లా బ్యూరో మే 19 (తెలంగాణ పత్రిక ):. హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలో ఉన్న స్థానిక అమరవీరుల భవనం నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 18వ పట్టణ మహాసభ సిపిఐ (ఎం) ఆఫీస్ నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ మాట్లాడుతూ విద్య వైద్యం గురించి స్థానికంగా ఉన్న ప్రైవేట్ హాస్పటల్ నందు రక్త పరీక్షలు, ఓపి లు,పేరట అధిక ఫీజులు వసూలు చేస్తూ అలాగే ,ప్రైవేట్ పాఠశాల లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్న అంశంపై ఫిర్యాదులు అందుతున్నాయని, అందుకే డివైఎఫ్ఐ యువజన సంఘం తీర్మానం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు ఎవరైనా వ్యతిరేకంగా అధిక పీజులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధానం పోరాటం చెయ్యాలి అన్నారు. అలాగే ప్రతి పాఠశాల ఎదుట క్లాస్ వైస్ గా ఫీజు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఏర్పాటుచేయాలని, అర్హత కలిగిన ఉపాధ్యాయుల యొక్క క్వాలిఫికేషన్ డిస్ప్లేచేయాలి ప్రతి పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఉండాలి, నోట్ బుక్స్ అమ్మకూడదు, స్కూల్ బస్సులు కూడా ఫిట్నెస్ కలిగి ఉండాలి, పాఠశాల యందు ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ పాటించాలని అదే విధంగా అనేక నియమాల పాటించాలని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ 18 వ పట్టణ మహాసభ భాగంగా నూతన పట్టణ కమిటీ 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. డివైఎఫ్ఐ ప్రధాన పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, అధ్యక్షుడు ఇందిరాల నరేష్,ఉపాధ్యక్షులు.రామాల అనిల్ సహాయ కార్యదర్శి గొబ్బి అబ్రహం, కోశాధికారి నక్కెనబోయిన శంకర్,ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి , రైతు సంఘం నాయకులు దుగ్గి.బ్రహ్మం, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి డివైఎఫ్ఐ పట్టణ కమిటీ మెంబర్స్ పాలపాటి నరసింహారావు,ఇందిరాల శివ,ఇందిరాల ప్రేమ్ కుమార్, గూడెపు వీరేష్,నర్సింగ్ వంశీ,దుగ్గి రేణుక,తురక వినయ్,ఉపతల రాము,ఇంటి మహేష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానుభూతిపరులు, మేధావులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

మే 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకుఅధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం



43 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీఓ లు మధుసుధన్,జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి...

**- జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్.**



కోరుట్ల(తెలంగాణ పత్రిక)మే 19. కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు . శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో లో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోగల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్,వజ్ర ,రవాణా శాఖ సిబ్బంది ,వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు

# సామర్థ్య నిర్మాణం పై ఉపాధ్యాయులకు 5 రోజులు శిక్షణ

హుజురాబాద్ మే 19 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ మండలం లో పనిచేస్తున్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎంలు %ు% ఎస్ జి టి ఉపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల ఇన్-సర్వీస్ శిక్షణ ఇవ్వనున్నట్లు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈరోజు మండల వనరుల కేంద్రం లో శిక్షణ కి రిసోర్స్ పర్సన్స్ తో ముందస్తు ప్రణాళిక వేసుకొని అంశాలను చర్చించారు.ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు శిక్షణ లేదు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది. పాల్గొనేవారి హాజరును తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్ పర్యవేక్షిస్తుంది. కాబట్టి చెక్ ఇన్ మరియు చెక్ అవుట్ సమయం చాలా ముఖ్యం. శిక్షణలు ఒకే దశలో నిర్వహించ బడతాయి. ఏ ఉపాధ్యాయునికీ మినహాయింపు లేదుజూలై 2025 వరకు పదవీ విరమణ చేయబోయే ఉపాధ్యాయులకు శిక్షణ నుండి మినహాయింపు ఉంది. ఉపాధ్యాయులు తమ బోధనా సబ్జెక్టు



యొక్క పాఠ్యపుస్తకాలను విధిగా తీసుకురావాల్సిందిగా అయన కోరారు. కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ గాజుల ఆంజనేయులు, పత్తే%శీ% శ్రీనివాస్, ముశం సత్యరాజం, దానెంపల్లి శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్, తంగేళ్లపల్లి శ్రీనివాస్, దోమల సదానందం, సాహెదా సల్మా పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని...

**- కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**

వెల్దుర్తి, మే 19, (తెలంగాణ పత్రిక):కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం పార్టీ సంస్థ గత ఎన్నికలో భాగంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పలు గ్రామాలలో పార్టీ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అంతకుముందు మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సమ్విధాన్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తుల స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి పి సి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ బోర్ చైర్మన్ సువాసిన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి వరప్రసాద్,జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేశం,



మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాసాయిపేట్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు హౌసుల మల్లేష్, కుక్కునూరు వెంకటరామిరెడ్డి, శ్వేతా వెంకట్రామిరెడ్డి, జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు ముత్తబాయ్, చర్లపల్లి శేఖర్ గౌడ్, అన్వేష, పోతరాజు కుమార్, వెంకట్ రెడ్డి

# మహారాణి అహల్యా బాయి హొల్కర్ 300వ జయంతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 19:ఈరోజు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన మహారాణి అహల్యా బాయి హొల్కర్ 300వ జయంతి ఉత్సవాలలో భాగంగా కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యశలకు ముఖ్య అతిథిగా మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు విజయ భవానీ రావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ... అహల్యా బాయి శివుని భక్తురాలు. మధ్యభారత మాళ్వా ప్రాంతాంలోనే కాక భారతదేశమంతటా శివాలయాలు నిర్మించారు. మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిమించారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, ఘృష్ణేశ్వర్ ఇలా అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరించింది.ఆ విధంగా హిందూ ధర్మ పునరుత్తేజానికి కృషి చేసింది.యుద్ధవిద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక మహిళా సేనను ఏర్పరిచారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా చేశారు. కాలువలు, చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారు. ప్రజలకు ఉపాధి కల్పించేందుకు దేవి అహల్యాబాయి పరిశ్రమలను కూడా ఏర్పాటు



చేసింది. అత్యంత పకడ్బందీగా ఈ పరిశ్రమలను నెలకొల్పింది.. ఎంత పక్కాగా అంటే.. మహేశ్వర్ వస్త్ర పరిశ్రమ అనేది నేటికీ నిరాటంకంగా కొనసాగుతూనే వుంది. నేటికీ అనేక మందికి ఉపాధి కల్పిస్తోంది.ఆదర్శప్రాయురాలు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి. భారతదేశ సంస్కృతికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో పొతన్ కార్ లక్ష్మి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి, పంచ రెడ్డి ప్రవళిక, పద్మ రెడ్డి, జ్యోతీ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ కేంద్రాలకు అధికారుల నియామకం

సంగారెడ్డి మే 19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లాలో రేపటి నుంచి ప్రారంభమయ్యే మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాలకు సెంటర్ ఇన్చార్జులు ఎంఈఓ లను నియమిస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ 28 మండలాల్లో 28 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- యువత బంగారు భవిష్యత్ ను చేతులారా నాశనం చేసుకోవద్దు.**

**- దుబ్బాక సిఐ శ్రీనివాస్.**



దుబ్బాక ప్రతినిధి, మే19(తెలంగాణ పత్రిక):సమాజంలో నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఆన్లైన్ గేమ్స్, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం దుబ్బాక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన కొంతమంది యువతి, యువకులు, విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేసుకొని, వారి తల్లిదండ్రులకు ఆవేదన మిగులుస్తున్నారన్నారు. ప్రస్తుత సెలవు దినాలలో విద్యార్థుల యొక్క నడవడికను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా జరిగే ప్రమాదాలకు వారి తల్లిదండ్రులదే భాధ్యత అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే, జరిమానాలతో, పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మహిళలపై వేధింపులు, అకృత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.వివిధ శుభకార్యాల సందర్భంగా ఫంక్షన్ హాల్స్ లో, ఊరేగింపులలో విచ్చలవిడిగా డీజే బాక్సులు పెట్టి, స్థానికులకు, అనారోగ్యంతో బాధపడే వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, అతి త్వరలోనే డీజే బాక్సుల, యజమానులతో సమావేశం నిర్వహించి అధిక డీజే ధ్వనులను కట్టడి చేస్తామన్నారు. భూమి పంచాయతీలకు సంబంధించి సివిల్ కేసులు పోలీస్ స్టేషన్ లో పరిష్కరించబడవని, వాటిని కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు.

# ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 19 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిఅర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు



తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ బదిలీ.. జగిత్యాల డిఎస్పీగా ఎన్. వెంకటస్వామి



తెలంగాణ పత్రిక మే,19,జగిత్యాల జిల్లా ప్రతినిధి: జగిత్యాల డిఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రఘు చందర్ ను ఇంటలిజెన్స్ డిఎస్పీగా బదిలీ అయ్యారు., కాగా జగిత్యాల డిఎస్పీగా ఎన్.వెంకట స్వామి నియమితులయ్యారు. ఎన్.వెంకటస్వామి రామగుండం సిసిఎస్ ఏసీపీగా, కరీంనగర్ టౌన్ ఏసీపీగా అదనపు బాధ్యతలు చేపడుతుండగా ఆయనను జగిత్యాల డిఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## క్రిమిసంహారక మందు తాగి
# వివాహిత ఆత్మహత్య



**వేలేరు,మే19 (తెలంగాణ పత్రిక):** భర్త మందలించి కొట్టడంతో మనస్థాపానికి గురై గుర్తుతెలియని విషం తాగి వివాహిత మరణించిన సంఘటన సోమవారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కోమల భర్త కోటేషం తన భర్త టమాటా తోట దగ్గర పని చేస్తున్న క్రమంలో కోటేషం చెప్పున పని తన భార్య కోమల చేయడం లేదని తనకు ఇష్టం వచ్చిన పని చేస్తున్నదనే కోపంలో కోమలను టమాటా చేను దగ్గర కొట్టాడని మనస్థాపానికి గురైన కోమల దెబ్బలు తిన్న బాధలో గుర్తు తెలియని విషం మందు తాగిందని అది గుర్తించి కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తీసుకు వెళుతున్న క్రమంలో మార్గం మధ్యలోనే చనిపోయిందని మృతురాలి అక్క స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేలేరు ఎస్సై సురేష్ తెలిపారు.

# 12 గంటలైనా విధులకు రాని ఎన్ఎస్పి అధికారులు



## - అధికారుల రాక కొరకు వేచి ఉన్న ప్రజలు



**తెలంగాణ పత్రిక మే19.తల్లాడ:** పినపాక మైనర్ వన్ కాలువ ఇరువైపులా ఉన్న కట్టను రైతులు తమ పొలాలుగా మార్చుకున్నారు దిగువన ఉన్న రైతులు తమ పంట ఇంటికి చేర్చడానికి ఇబ్బంది ప డాల్సిన పరిస్థితి ఏర్పడింది సిబ్బందిని ప్రశ్నించిన (ఏఈ )పరిధి కాదు (డిఈ)డి ఈ పరిధి కాదు (ఎమ్మార్వో) అని చెప్పి రోజులు గడుపుతు న్నారు. ఇదే విధంగా మూడు సంవత్సరాల నుంచి రైతులు నానా ఇక్కట్లు పడుతున్నారు కష్టపడి పండించిన పంట కిలోమీటర్ల వ్యవధి రోడ్డుకు చేర్చడానికి కూలీలకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుం దనిరైతులు వాపోతున్నారు ఉన్నతాధికారులు స్పందించి కాలువ సమస్య ను పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు

గత సంవత్సరం రైతుల భూమి దున్నేందుకు ట్రాక్టర్ వెళుతుండగా అదుపుతప్పి కాలువలో పడిపోయింది ఆ విషయాన్ని కూడా అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు అయినా సిబ్బంది స్పందించ కపోవడం ఏందని రైతులువాపోతున్నారు

# పడిపోతున్న జాబ్ మార్కెట్

న్యూఢిల్లీ,: ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ప్రముఖ కంపెనీలు కూడా ఉద్యోగ నియామకాల విషయ ంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. చిన్న కంపెనీలు అయితే ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఉద్యోగా నియామకాలు నిలిపివేశాయి. ఉ న్నవారిని కూడా తొలగిస్తున్నాయి. కంపెనీలకు ప్రోత్సాహం లేకపోవ డంతో భారత్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదివిన విద్యార్థులకు కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. విదేశీ విశ్వవిద్యాల యాల్లో చదివిన విద్యార్థుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తాజాగా బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.4 లక్షలతో ఉద్యోగాలు ఇవ్వడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రముఖ కళాశాలల్లో చదివినా ఎక్కువ వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్న భావన కనిపిస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ నెలకు రూ. 20 వేలతో ఉద్యోగ నోటిఫికేషన్




విడుదల చేసింది. అయితే దానిపై సంస్థ వివరణ కూడా ఇచ్చింది. కానీ, ప్రస్తుతం బాంబే ఐఐటీయన్లకు కూడా మంచి వేతనాలు రాకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.

# నిర్దోషులే అత్యధికం



న్యూఢిల్లీ : కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం (యుఎపిఎ) కింద నమోదైన కేసుల్లో నేరారోపణలు రుజువు కావడం లేదు. వాటిని రుజువు చేయడం లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు కష్టంగా మారిందని కేంద్రప్రభుత్వం రూపొందించిన డేటా స్పష్టం చేస్తోంది. కేంద్రప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నందు వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. 2014 నుంచి 2022 వరకు యుఎపిఎ కింద మొత్తం 8,719 కేసులు నమోదయ్యాయి. వీటిలో 567 కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలింది. 215 కేసులలోనే నిందితులు దోషులుగా తేలింది.

డేటా ప్రకారం.. 2014లో 976 కేసులు నమోదయ్యాయి. ఆ సంవత్సరం తొమ్మిది మంది మాత్రమే దోషులుగా నిర్ధారణ అయ్యిం ది. 24 కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలింది. ఏటా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగింది.

## పట్టణ పరిశుభ్రతే
# ప్రధాన లక్ష్యం...


### జెసిబి లతో డ్రైనేజ్ కాలువల పూడిక తీత - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 19:** మిర్యాలగూడ పట్టణంలోని గతకొన్ని సంవత్సరాలుగా చెట్లు, చెత్త తో పేరుకు పోయిన ప్రధాన డ్రైనేజ్‌కాలువ జెసిబి లతో దగ్గర ఉండి శుభ్రం చేయించిన మిర్యా లగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో డ్రైనేజ్ నీరు ప్రవహించే ప్రధానకాలువ కొన్ని సంవత్సరాలుగా చెట్లు చెత్త చెదారంతో పేరు కొని పోవడంతో పట్టణంలో కాలువలు డ్రైనేజ్ వ్యవస్థ మొత్తం పూడి పోయింది.గతంలో ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల రూపాల నిధులు డ్రైనేజ్ క్లీనింగ్ కోసమని ఖర్చు చేస్తున్నట్టు బడ్జెట్ లో ఉ న్నా కూడా ఎక్కడి చెత్త అక్కడే ఉండటం చూసి ఆశ్చర్యం కలిగింది. లక్షల రూపాల నిధులు ఎటుపోయాయి అనేది అర్థం కావడం లేదు. మున్సిపల్ ధనాన్ని వృథా కాకుండా మున్సిపల్ జెసిబి లు మున్సిపల్ కార్మికులతో కాలువలను శుభ్రం చేయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కార్మికు లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'హరిహర వీరమల్లు' విజువల్ ఎఫెక్ట్స్‌పై ప్రత్యేక




పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిం చిన చిత్రం 'హరి హరి వీరమల్లు'. చిత్ర నిర్మాణం దాదాపుగా పూర్త య్యింది. డబ్బింగ్, విఎఫ్ఎక్స్ పనులు కొనసాగుతున్నాయి. ప్రేమ్‌లకు సొబగులు అద్దుతూ, సౌండ్‌ను చక్కగా ట్యూన్ చేస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మంచి చిత్రంగా చేయటానికి చిత్ర యూనిట్ కృషిచేస్తోంది. ఈ వేసవిలో ఎండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి సిద్ధమవుతున్నామని చిత్రబృందం పేర్కొంది.

దర్శకుడు ఎఎం జ్యోతికృష్ణ గత ఏడునెలలుగా కృషిచేస్తున్నారు. అన్ని విభా గాలను ఆయన సమన్వయం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకొ చ్చేలా చేయడంలో జ్యోతి కష్ణ పాత్ర కీలకం. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్‌కళ్యాణ్ కనువిందు చేయబోతున్నారు.

మే 9న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎఎం జ్యోతికృష్ణ దర్శకులు. ఎఎం కీరవాణి సంగీతం. మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. తోట తరణి ఆర్ట్ డైరెక్టర్. బాబీడియోల్, అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషుసేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!

సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్టలతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తు న్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణం గా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాల ని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ఉద్దేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.



# కేన్స్ చిత్రోత్సవంలో 'హోమ్ బౌండ్'



ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హోమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది.'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబో తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందిం చిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్'(2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నా రు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపం చానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ రూరల్, మే,19, తెలంగాణ పత్రిక.:వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడేలేశ్వర్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో వేములవాడ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## మునగాల తహసిల్దార్ బదిలీ



మునగాల – ప్రతినిధి, మే 19, (తెలంగాణ పత్రిక):మునగాల తహసిల్దార్ గా విధులు నిర్వహించిన వలిగొండ ఆంజనేయులు భువనగిరి జిల్లా కు బదిలీ చేయడం జరిగింది. ఆయన గత ఎన్నికల విధులలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సూర్యాపేటకు జిల్లాకు బదిలీపై రావడం జరిగింది. ఆయన మండలంలో ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ ఎంతో సేవలు అందించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నంద కుమార్ ఆయనను జిల్లా నుంచి రిలీవ్ చేసి ఆయన సేవలకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మునగాల మండల ఇన్చార్జి తహసీల్దార్ గా మునగాల మండల డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణకి బాధ్యతలు అప్పగించడం జరిగింది.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజులు జైలు శిక్ష

గొల్లపల్లి మే 19(తెలంగాణా పత్రిక)జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆళ్ళ రవీందర్ 45సం,వెలుగుమట్ల గ్రామానికి వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 4 రోజులు జైలు శిక్ష విధించారు ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదా లను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు

## పోచమ్మ తల్లి ని వేడుకుంటున్న సింగరేణి విశ్రాంత కార్మికులు



మందమర్రి టౌన్ మే 19 (తెలంగాణ పత్రిక ) సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 10 సం॥ వాయిదాలు పడుతూ వస్తున్న విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు పెన్షన్ పెంచాలని కోర్ట్ లో వేసిన కేసు ఈ నెల 21 న ఢిల్లీ లోని హై కోర్టులో విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు పెన్షన్ పెంచే విధంగా కోర్టులో తీర్పు వచ్చే విధంగా చేయాలని జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన ఉన్న పోచమ్మ తల్లిని విశ్రాంత కార్మికులు దండాలు పెట్టి వేడుకున్నారు. అదే విధంగా ఈ నెల 21 నా కోర్ట్ తీర్పు విశ్రాంత బొగ్గు పెన్షనర్లకు అనుకూలంగా వస్తే మేక పొట్టేలుతో మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకుడు భూమ్రావు , ఆది శ్రీరాములు , చిప్ప రామస్వామి , పయల మల్లన్న , చుంచు రాజేశం , లింగం తిరుపతి , ఏ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## పొలంలో మంటలు..ఎడ్ల బండి, మగ వడ్లు దగ్ధం

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19(తెలంగాణ పత్రిక): పొలంలో మంటలు చెలరేగి ఓ రైతుకు చెందిన ఎడ్ల బండి, వడ్లు దగ్ధమై..రూ: 50 వేల రూపాయల నష్టం వాటిల్లింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల సదానందం తనకు ఉండబడిన పొలంలో వడ్లను పండించి..కోత కోసి..వడ్లను ఆరబెట్టి..సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రముకు తరలిద్దామనే క్రమంలో తన ఎడ్లబండితో పొలం వద్దకు వెళ్లి..పొలంలో ఎడ్ల బండిని నిలుపుగా..పొలం చుట్టూ మంటలు వ్యాపించడంతో..నేను చేసేదేమీ లేక దూక్కి టెద్దులను కొట్టుకుని బయటకు వచ్చేలోగానే..ఎడ్ల బండి, వడ్లు పూర్తిగా దద్దమైపోయాయని రైతు బోరున విలపించాడు. ప్రభుత్వం స్పందించి.ఆ రైతును ఆదరించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# బీసీల్లో అవగాహన,ఐక్యతను,కల్పించుటకు త్వరలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సు

## - కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం- పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా.

వేములవాడ, మే, 19, తెలంగాణ పత్రిక.:వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బీసీ సాధికారిత సంఘం ముఖ్య నేతల సమావేశం జరిగినది. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ,రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా బీసీ నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్,మ్యాణ రాజేష్, అన్నారపు ఇస్త్రారి,ఓన్నారపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ, గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు బీసీ సంక్షేమము కొరకు బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని,బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో,చట్ట సభల్లో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాల ద్వార,వినతి పత్రాల ద్వార కోరుతున్నప్పటికి,స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందడం లేదని,బడ్జెట్లో బీసీ కులవృత్తులకు సరైన కేటాయింపులు లేక, బీసీ కార్పొరేషన్లకు,ఫెడరేషల్లకు నిధులు లేక రోజు రోజుకు బీసీ కులచేతి వృత్తులు అంతరించి పోతున్నాయని, బీసీ కులాలకు జీవనోపాధి లేక కొన్ని బీసీ కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని,అందుకు గాను ముందుగా బీసీల్లో అవగాహన,ఐక్యతను,చైతన్యాన్ని పెంపొందించుటకై జూన్ మాసంలో వేములవాడలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని,ఇట్టి బీసీ చైతన్య సదస్సును రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం జరుగునని,సదస్సుకు అఖిలపక్ష నేతలను ఆహ్వానిస్తున్నామని,వారికి బీసీల సమస్యలను వివరిస్తామని,వారి ద్వార బీసీ సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి వెళ్ళేలాగ వాటి పరిష్కారం జరిగేలాగ అఖిలపక్ష నేతలను కోరనున్నట్లు రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత



సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, బీసీ ఉద్యమాల ఫలితంగా,రాష్ట్రంలో కులగణన జరిగి బీసీ జనాభా,ముస్లిం బీసీ జనాభా మొత్తం కలిపి 56.36 అని తేలిందని,స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ,ఉభయ సభల్లో తీర్మానం చేసి గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి వేరు,వేరుగా రెండు బిల్లులను పంపించడం జరిగిందని,అందుకు గాను, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేపట్టుటకు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు మరియు రాష్ట్ర ఉభయ సభల్లో రిజర్వేషన్ బిల్లులను ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అఖిలపక్ష పార్టీల నేతలకు,శాసనసభ్యులకు,ఎమ్మెల్సీలకు నరేందర్ బీసీ సాధికారిత సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా అమలు చేయాలని,చట్ట సభల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని,కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,త్వరగా కేంద్ర ప్రభుత్వం కూలగణన సర్వేను చేపట్టాలని,బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పథకం బకాయిలు చెల్లించాలని,మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి కోటాను 300 నుండి 1000 మంది విద్యార్థుల వరకు పెంచాలన్న తదితర సమస్యలను అఖిలపక్ష నేతల ద్వార ప్రభుత్వాల దృష్టికి తీసుక వెళ్లేలాగ కృషి చేస్తామన్నారు.

# ఆదర్శనేత అధ్యయనశీలి కామ్రేడ్ సుందరయ్య. సిపిఎం

## సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

సదాశివపేట, మే 19,( తెలంగాణ పత్రిక):ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలీ కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ కొనియాడారు పుచ్చలపల్లి సుందరయ్య గారి 40 వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సదాశివపేట సిపిఎం ఆఫీస్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును



ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్పూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యాదవ రెడ్డి మల్లేశం వేణుగోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సంఘటిత సహకార శక్తి పెంపు కోసం సక్రృషి ఉద్యమం విజయవంతమైన 19వ వార్షిక మహాసభ..

### 10వ సారి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్..



నర్సంపేట మే 19 (తెలంగాణ పత్రిక) :గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలో గల చంద్ర పురుషుల పొదుపు సంఘం 19 వార్షిక మహాసభ సంఘ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రవేశపెట్టారు. పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహాసభలో చర్చించి సంఘం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు. 2025 మార్చి నెల వరకు 410 మంది సభ్యులతో రూ. 60 లక్షల 76 వేల 567 నిధులు ఉన్నట్లు గణకుడు ఏడెల్లి మహేందర్ రెడ్డి తెలియజేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ సంఘం సమర్ధవంతమైన సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఎంతగానో



దోహదపడుతున్నాయని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల కుమారస్వామి పేర్కొన్నారు. ఉత్తమ సంఘ సభ్యునిగా ఎన్నికైన వరంగంటి ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ పాలకవర్గ సభ్యులు భాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు రమేష్,కందుల శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. 2025 – 26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికల నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా వడ్డేపల్లి మృత్యుంజయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ప్రకటించారు. చంద్రయ్యపల్లి గ్రామంలో సహకార వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా వరుసగా పదవసారి ఎన్నికయ్యారు. తన ఎన్నిక పట్ల మరింత బాధ్యత పెరిగిందని అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోతు రమేష్, భాషబోయిన రాజు, పాక రాజయ్య, సలపాల ప్రభాకర్, భాషబోయిన చరణ్ రాజ్,మామిడి ఐలయ్య,ఉప్పుల రాజు,బానోతు సాంబయ్య,అజ్మీర జితేందర్, సయ్యద్ బషీర్ తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ సీఐ

తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాపర్ /వైరా మే 19:ఆర్కే బార్ బార్ అండ్ రెస్టారెంట్ నుండి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తల్లాడ వైరా మండలాల్లో బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు ,సుమారు 60 నుంచి 80 కోటర్లు బెల్ట్ షాపులకు తీసుకెళుతుండగా సమాచారం అందుకున్న పోలీసు అధికారులు పట్టుకున్నారు .బార్ అండ్ రెస్టారెంట్ అంటే ఏమిటి దాని యొక్క విధి విధానాలు అమలు ఏ విధంగా ఉండాలి కానీ వైరాలోని ఆర్కే బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు చేస్తున్న పని ఏమిటి నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు తరలించడం ఏమిటి దీనిపై చర్యలు తీసుకునేందుకు ఎక్సైజ్ అధికారులు చాకచక్యంగా సమాచారం అందుకొని తరలిస్తున్న క్వార్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన





నిబంధనలకు పాటించకపోయిన చట్టపరంగా వారిపై చర్యలు తప్పవని వైరా ఎక్సైజ్ సిఐ మమతా తెలిపారు. రెస్టారెంట్ నిర్వాకులు బెల్ట్ షాపులు ప్రోత్సహించి బెల్ట్ షాపులకు మందును తరలిస్తే జిల్లా పై అధికారుల సూచనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని మమతా తెలిపారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన తూడి లచ్చన్న



గంగాధర మే 19 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన దూస వెంకటేశం జీవనోపాధి కొరకు దుబాయ్ కి వెళ్ళి అక్కడే ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న తూడి లచ్చన్న వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. అలాగే గోపాల్ రావు పల్లి గ్రామంలో నాగారపు ఎల్లయ్య 4 రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 10000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప ఉదారత ను చాటుకున్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం చేసిన తూడి లచ్చన్న




కోడిమ్యాల మే 19 (తెలంగాణ పత్రిక) : కొడిమ్యాల మండలం నెమలికొండ గ్రామానికి చెందిన శాతరాసి వెంకయ్య, పద్మ లకి ఇద్దరు కూతుర్లు వారి పెద్ద కూతురు పెళ్లి పెట్టుకోగా వారు పెళ్లి చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని టిఎల్ యువసేన తూడి లచ్చన్న కు తెలుపగా వారి పెళ్లి ఖర్చుల నిమిత్తం టీఎల్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమలో కూనవేణి రాజశేఖర్, మల్యాల గంగారాజేందర్, టీఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి విషాదంలో రైతు కుటుంబం



నూతనకల్, మే 19(తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలం తాళ్లసింగారం గ్రామం లో జటగి ముత్తిలింగం ఎద్దు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందింది, దీనితో రైతు కుటుంబం లో విషాద ఛాయలు అలుముకొన్నాయి.సుమారు రూ.75 వేలు విలువ ఉంటుంది.బాధిత రైతు కు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు ఒక ఎద్దు మృతి



కొత్తగూడెం ఆర్సి మే 19 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామ శివారు రైల్వే బ్రిడ్జి పక్కన ఆదివారం రాత్రి రెండు పాడి గేదెలు, ఒక ఎద్దు విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి.. విద్యుత్ తీగలు భూమిపై పడి ఉండడంతో గేదెలు మేతమేస్తూ వైర్లకు తాగటంతో అక్కడికక్కడే మృతి చెందాయి.. గానుగపాడు గ్రామానికి చెందిన యన్నం వెంకన్న చెందిన రెండు పాడి గేదలు, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన భాగ్యరాజుకు చెందిన ఎద్దు మృతి చెందాయి. దీంతో రైతులకు రూ మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు..

## కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనుల పై సమీక్ష

### రీజియన్ మేనేజర్ డిపో మేనేజర్లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి -

కోదాడ : మే 19 (తెలంగాణ పత్రిక ) కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాస రావు తో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆధునికీకరణ ప్లాన్ ఆమోదయోగ్యంగా లేదని కొన్ని మార్పులు చేర్పులతో నూతన ప్లాన్ తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. తిరిగి కొత్త డిజైన్ పై నెల ఆఖరులోపు సమీక్ష జరిపి త్వరితగతిన పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎర్నేని బాబు, పారసీతయ్య , డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, సూపరిండెంట్ నాగిరెడ్డి సిబ్బంది ఉన్నారు.



# ధాన్యంకొనుగోలులో వేగం పెంచాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలుపై సమీక్ష

నర్సంపేట మే 19 (తెలంగాణ పత్రిక) రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట రైతు వేదికలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబి కాలంలో నియోజకవర్గంలో ని 6 మండలాల్లో అధిక వరి దిగుబడి వచ్చిందని, ఇప్పటివరకు 40 శాతం ధాన్యం కొనుగోలు చేసారని అన్నారు. క్షేత్ర స్థాయిలో మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి అధికారులు ధాన్యం నిలువ వివరాలు సేకరించి ,దాని ప్రకారం ప్రణాళికాబద్ధంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకొని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్లకు సామర్థ్యాన్ని బట్టి వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. కొంత మంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బం దులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ట్రక్ షీట్ ప్రకారమే తీసుకోవాలని కోతలు విధిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. 1638 రకం ధాన్యం ను గ్రేడ్ ఏ క్రింద పరిగణించి వాటిని తిరస్కరించకుండ తీసుకోవాలని అన్నారు. ఎక్కువ నూకలు వస్తున్నాయని బాయిల్డ్ రైస్ క్రింద తీసుకోనుటకు అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యే కు తెలుపగా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజ ను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో 1.07 మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. , ఇంకను 70 వేల మెట్రిక్



టన్నుల ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపిఎం ఎస్ నమోదు వెంటనే చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ అన్నారు.అవసరమగు లారీలు సమకూర్చాలని జిల్లా రవాణా అధికారిను కలెక్టర్ ఆదేశించారు. హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమీక్ష లో ఆదనపు కలెక్టర్ సంధ్యా రాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఆర్డీఓ ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 19 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో నివసిస్తున్న తోట భార్గవి వైఫ్ ఆఫ్ వేణుగోపాల్ తమ సర్వేనెంబర్ 114/ 4/3/2 నందు 0.38 గుంటల పొలం తన తల్లి గారి నుండి సంక్రమించినదని, సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉన్నదని, అయినప్పటికీ తన యొక్క సోదరులు పొలం సాగు చేసుకునేకుండా అడ్డుపడుతున్నారని కావున తగున చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం శంద్రుగొండ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.. పినపాక మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చోప్పాలా మరియు నర్సాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున చోప్పాల నుండి నరసాపురం వరకు మరియు నరసాపురం నుండి ఎస్సీ కాలనీ పెద్దవాగు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఈ ఈ కి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన నోముల లక్ష్మి వైఫ్ ఆఫ్ బుచ్చయ్య మాది నిరుపేద కుటుంబమని 2024 సంవత్సరంలో సంభవించిన గోదావరి భారీ వరదల కారణంగా మా ఇంటి నిర్మాణం పూర్తిగా కొట్టుకపోయినదని ప్రభుత్వం వారు నష్టపరిహారం కూడా అందించినారని అప్పటినుండి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నామని మళ్లీ వరదలు వచ్చినప్పుడు ఆ గుడిసె కూడా పూర్తిగా కొట్టుకుపోయి నిరాశ్రయులైనమని మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్యల నిమిత్తం అశ్వాపురం ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా గ్రామంలో నివసిస్తున్న నునావత్ జగన్ మోహన్ దాస్ సన్నాఫ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని, రోడ్డు విస్తరణలో భాగంగా తన యొక్క కిరాణా దుకాణం పూర్తిగా కోల్పోతున్నానని, తన జీవన ఆధారం కోల్పోతున్నానని కావున తనకు తగిన న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం అదనపు కలెక్టర్ కు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీకి చెందిన జివాజి రమాదేవి గత 20 సంవత్సరాలుగా మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో నివసిస్తున్నానని తనకు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని మూడు సెంట్లు కొంత ఖాళీ స్థలం ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు అర్హుల జాబితాలో నా పేరు ఉందని కానీ మూడో విడతలో ఇల్లు మంజూరు చేస్తామని అంటున్నారని ఎంక్వయిరీ చేసి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యా చందన,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అపోహవద్దు

## - ఆయిల్ ఫామ్ తోటలను క్షేత్ర స్థాయిలో సందర్శించిన మండల వ్యవసాయ అధికారి మోహన్

దుబ్బాక ప్రతినిధి, మే19:(తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలోని కానుగల్ గ్రామంలో ఆయిల్ పామ్ లో మెరుగైన సాగు, పద్ధతులపై సోమవారం ఉద్యాన, వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మోహన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి రైతులకు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో 375 ఎకరాలలో పంట సాగులో ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట మండలంలో వస్తదా రాదా అనే అపోహ వద్దని రెండున్నర అంగుళాల నీటి లభ్యత కలిగిన రైతు ఐదు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయొచ్చన్నారు.చిన్న, సన్న కారు రైతులు ఆయిల్ పామ్ వేసి, అంతర పంటలగా కూరగాయలు, బొప్పాయి, అరటి, పూల మొక్కలు నీడను ఆశ్రయించే మొక్కలను పెంచి అధిక దిగుబడి పొందవచ్చని, గొర్రెల పెంపకాలు, డైరీ ఏర్పాటు చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చని



తెలిపారు.2021-22 ఆర్థిక సంవత్సరంలో 5.30 ఎకరాలలో ఆయిల్ తరిగొప్పుల కుమ్మరి లక్ష్మీ కనకయ్య ఏడవ కోత కోయడం 15 టన్నుల కటింగ్ చెయ్యడం జరిగిందని రైతులు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలి

## -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ



ధర్మసాగర్ మే 19 (తెలంగాణ పత్రిక): సమాజంలో అనేక అవమానాలు అవహేళనకు గురవుతున్న మాదిగలకు అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని హక్కులను రాజకీయ చైతన్యాన్ని అందించిన ఉద్యమం మాదిగ దండోరానే అని 30 ఏళు ్లగా అనేక సామాజిక ఉద్యమ పోరాటాలను నిర్మించి ప్రజలకు మేలు చేసిన ప్రజా నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో మాదిగలు రాజకీయాలకతీతంగా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాగల్ల ఉపేందర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం మందకృష్ణ మాదిగ ప్రజా ఉద్యమ పోరాటాలకు గుర్తుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించడం మన జాతికే కాదు సబండ వర్గాలకు ప్రజల కోసం పోరాటం చేసే ఉద్యమకారులకు గర్వకారణమని కృష్ణ మాదిగ 40 ఏళ్ల నిస్వార్థ ప్రజా ఉద్యమ జీవితానికి నిదర్శనమని అన్నారు.అంబేద్కర్ రిజర్వేషన్లను తీసుకువస్తే ఆ తెచ్చిన రిజర్వేషన్లను అందరికీ పంచి మందకృష్ణ మాదిగ చరిత్రకి ఎక్కాడని అందుకే రిజర్వేషన్ల అనే నాణానికి డాక్టర్ అంబేద్కర్ ఒకవైపు అయితే మరొకవైపు మందకృష్ణ మాదిగ అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాము ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలను ప్రజలకు అందించాం ఇగ సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదామని అందుకోసం ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాలను పునర్నిర్మానం చేస్తూ రాజకీయాలకతీతంగా జాతి యావత్తును ఏకం చేయాలని ప్రమాదంలో పడుతున్న మాదిగల అస్తిత్వాన్ని రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడుతూనే మన శక్తిని చాటుకునేలా ఐక్యంగా నిలవాలని అన్నారు.పద్మశ్రీ అవార్డు కృష్ణ మాదిగకు ఇచ్చిన సందర్భంగా స్టేషన్ఘన్పూర్ కేంద్రంగా మన నాయకున్ని ఆత్మీయంగా ఘనంగా సత్కరించుకోవాల్సిన అవసరం ఉన్నదని అందుకోసం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంగా త్వరలో మందకృష్ణ మాదిగ ఆత్మీయ అభినందన సభను నిర్వహిస్తున్నామని అందుకోసం గ్రామాలను దండోరా ఉద్యమ కేంద్రాలుగా మార్చి ఉద్యమాన్ని శాస్త్రీయంగా సైద్ధాంతకంగా నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని నాయకులు ప్రజల్లో ఉంటూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ జనగామ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగఎంఎస్పి మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ్ మాదిగ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ బొడ్డు ప్రణయ్ మాదిగ గొల్లపెల్లి అనిల్ మాదిగ కొట్టే శంకర్ మాదిగ పోలుమారి బాబు మాదిగ బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ కొట్టే విజయభాస్కర్ మాదిగ నక్క శీను మాదిగ మాచర్ల పౌలు మాదిగ నక్క సంజయ్ మాదిగ కొట్టే వినయ్ తేజ్ మాదిగ కొట్టే రాఖీ మాదిగ సింగారపు దిలీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 19: దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముఖరంపుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలని అన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. జిల్లాలోని హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలని అన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వర్గల్ వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు

గజ్వేల్ ప్రతినిధి, మే 19, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ వేణుగోపాల స్వామి ఆలయాన్ని సోమవారం ఎంపీలు ఈటెల రాజేందర్, మాధవనేని రఘునందన్ రావులు సందర్శించారు. అతిపురాతనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 800ఏళ్ల నాటి పురాతనమైన ఆలయాన్ని మరింతగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బాసర సరస్వతి అమ్మవారి తర్వాతి వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయం ఎంతో పేరుగాంచిందన్నారు. ఈ ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింతగా ఆధ్యాత్మికంగా ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, మాజీ అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి, బీజేపీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, పంజాల అశోక్ గౌడ్, బండారి మహేష్, నర్సింహా, సదానంద గౌడ్, బోనాల రాజు, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీబీకే ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ అభినందనీయం

గొల్లపల్లి మే 19(తెలంగాణ పత్రిక):బీబీకే ( భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ) ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల నిర్వహా ణ అభినందనీయమని గొల్లపల్లి ఎస్సై సతీష్ అన్నారు. మండలం లోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో గత ఐదు రోజుల నిర్వహిస్తున్న బి బి కే క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. 8 జట్లు పాల్గొనగా భీమ్ రాజ్ పల్లి జట్టు విన్నర్ గా నిలిచింది. చివరి నిమిషంలో ఒక్క బంతిలో ఆరు పరుగులు తీసి జట్టును గెలిపించిన ఎనగందుల రూపేష్ ను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దట్నూరు జట్టు రన్నర్ గా నిలిచింది. ఇరుజట్ల కెప్టెన్లు కంది మహేష్, నిశాంత్, మిగతా టీం ప్లేయర్లకు ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా టోపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భీమ్ రాజు పల్లి గ్రామంలో బి బి కే ట్రస్ట్ పేరిట సామాజిక సేవలు, యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం ట్రస్ట్ ఫౌండర్ బొమ్మన కుమార్ అభినందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాడు ఆటలు పాటలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేదని నేడు సెల్ ఫోన్, డ్రగ్స్ మాయలో పడి యువత పోటీలకు దూరంగా ఉంటున్నారు అన్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో యువతను ప్రోత్సహించేందుకు సామాజిక సేవలతో పాటు , క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఇలాంటి క్రీడలను యువత సద్వినియోగం చేసుకున్నట్లయితే గ్రామీణ యువతకు క్రీడలు మానసిక శారీరకంగా దోహదం చేస్తాయన్నారు. యువత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని జిల్లా,రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు. మారుమూల



పల్లెల నుంచి ఎందరో క్రీడాకారులు రాణించారన్నారు. డ్రగ్స్ మాయలో పడి బతుకులు నాశనం చేసుకోకుండా భవిష్యత్తులో ఎదగాలన్నారు. బి బి కే ట్రస్ట్ అండ్ ఫౌండర్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి బి బి కే ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ట్రస్టు సేవలు ముందుకు తీసుకువెళ్ళడానికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు, యువతకు ధన్యవాదాలు తెలిపారు.లీడ్ ఇండియా సామాన్వయ కర్త తాడూరి శ్రీనివాస, వంశీ కృష్ణ, తిరుపతి రావు, కాంగ్రెస్ నాయకులు కిష్టం పేట రమేష్ రెడ్డి, ములకాల శ్రీనివాస్, మద్దూరి నవీన్, నర్సింహా రెడ్డి, రాజలింగ్, సింగారపు దొంగన్న, లచ్చయ్య, కంది సత్తయ్య, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# సమస్య చెప్పిన అరగంటలో పరిష్కరించిన హరీశ్ రావు

## - వెంటనే ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయించిన మాజీ మంత్రి

నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని చౌడు చెరువు కట్ట వద్ద ఉన్న 63 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం సరిపోక తరచు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో నంగునూరు లోని బీసీ కాలనీ వాసులు విద్యుత్ సమస్యతో అల్లాడు తున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మాజీమంత్రి, శాసనసభ్యుడుహరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హరీశ్ రావు విద్యుత్ అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరించాలని కోరారు.63 కేవీ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో నూతనంగా 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ సోమవారం విద్యుత్ అధికారులు బిగించారు. దీంతో బీసీ కాలనీ వాసులు వెంటనే స్పందించిన శాసనసభ్యుడు హరీశ్ రావుకు, విద్యుత్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### - భూభారతి సమస్యలు పరిష్కరించాలి - ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 19: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి మాస కళ్యాణ మహోత్సవం



గంగాధర (తెలంగాణ పత్రిక మే 19) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా, గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు,వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా నిర్వహించగా కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం కుడుకలు కనుములు అందజేశారు. తర్వాత స్వామివారిని తులాభారం నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాల స్వాములకు భిక్ష , భక్తులందరికీ అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, స్వామి వారి కళ్యాణం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మే 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో 44 దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఎలక్ట్రిసిటీ, అండ్ డి ఓ శాఖలకు చెందిన ఆర్జీలు ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు పాల్గొన్నారు.

## పాదయాత్ర చేస్తున్న స్వాములకు మూడు రోజుల భిక్ష


### - భక్తిని చాటుకున్న చక్రధర్ గౌడ్



నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రం నుంచి కొండగట్టు వరకు హనుమాన్ మాలధారణ స్వాములు సోమవారం పాదయాత్రగా బయలుదేరారు. వీరికి మూడు రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గాదగోని చక్రధర్ గౌడ్ భిక్ష ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన సామాగ్రిని హనుమాన్ మాల ధారణ స్వాములకు సోమవారం ఉదయం అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ మాల ధారణ స్వాములు నంగునూరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పాదయాత్రలో అవసరమైన బిక్ష ఏర్పాటు చేసిన గాదగోని చక్రధర్ గౌడ్, అతని కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని హనుమాన్ మాల ధారణ స్వాములు ఆకాంక్షించారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా మోయ తుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం రాజగోపాలపేట పోలీసు పట్టుకున్నారు. రాజగోపాలపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎం.డి. ఆసిఫ్, ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ బి.సౌజన్య కథనం ప్రకారం.. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల ఎల్లయ్య, చామంతుల బాలరాజు అనే ఇద్దరు వ్యక్తులు రెండు ట్రాక్టర్లలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు గాని, ఎలాంటి వే బిల్స్ గాని లేకుండా బస్వాపూర్ శివారులో మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. వాగు నుండి సిద్ధన్నపేట వైపు తరలిస్తుండగా సిద్దన్నపేట బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం 11 గంటల సమయంలో రాజగోపాలపేట పోలీసులు పట్టుకున్నారు. అనుమతులకు సంబంధించి కాగితాల కోసం తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేవని తేలింది. దీంతో ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. తదుపరి చర్య నిమిత్తం నంగునూరు తహశీల్దారుకు సమాచారం అందించినట్లు ఎస్సై ఎం.డి. అసిఫ్, ప్రొబేషనరీ ఎస్ఐ బి. సౌజన్య వివరించారు.



## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో 5 వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ఆన్లైన్ చేసుకోవాల్సిన అవసరం లేదు-అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి-గోడ పోస్టర్ ఆవిష్కరణ-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 19: మైనార్టీ విద్యాసంస్థల్లో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాని కై అర్హులైన విద్యార్థులు దగ్గర్లోని మైనార్టీ విద్యాసంస్థలలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్యార్థుల ప్రవేశానికి అవగాహనకై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.జిల్లాలో 13 మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, వీటిలో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ఒక్కో తరగతి లో సుమారు 60 వరకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులతో ఈ ఖాళీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందశని, ప్రవేశ ప్రక్రియ ఇదివరకే పూర్తయిన ప్పటికీ ,ఖాళీలు ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ముందుగా సీట్లు ఇచ్చే పద్ధతిని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ మైనార్టీ విద్యా సంస్థలలో సీటు సాధించిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను, ప్రత్యేకించి వసతి, భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లాలో (6) మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, వాటిలో మూడు బాలురకు, మూడు బాలికలకు ఉన్నాయని, తరగతులలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆధార్ కార్డ్,స్టడీ సర్టిఫికెట్, కండక్ట్ సర్టిఫికెట్,రికార్డ్ షీట్ లేదా టిసిని జత చేయాలని,అలాగే తల్లిదండ్రుల ఆదాయం ,కులం ధ్రువపత్రాలు జత చేయాలని చెప్పారు .జూన్ 12 లోపు మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశం పొందే విధంగా అవసరమైన వారు దగ్గరలోని మైనార్టీ పాఠశాల ను సంప్రదించాలన్నారు. సీట్లు ఉంటే ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల దగ్గర్లో ఉన్న మైనార్టీ పాఠశాలలో లేదా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 7331170877 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మైనార్టీ విద్యాసంస్థల జిల్లా అధికారి విజయేందర్ రెడ్డి, ఆర్ సి ఓ విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోళ్లు వేగవంతంగా జరగాలి:జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక):ధాన్యం కొనుగోలు వేయకవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.సోమవారం చౌటుప్పల్ మండలం లోని నేలపట్ల సహకార సంఘ కొనుగోలు కేంద్రాన్ని, జై కేసారం ఎఫ్ పి ఓ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదేవిధంగా మండల కేంద్రంలోని ఏఎంసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే విక్రయించు కునేలా సిద్ధం కావాలని అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందన్నారు.టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచిం చారు. కొనుగోలు లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును తనిఖీ చేసి పరిశీలించారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు.ధాన్యం తేమశాతాన్ని ప్రతిరోజు పరిశీలించాలని, రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులను కూడా అప్రమత్తం చేయాలన్నారు.కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## మంజూరైన మట్టి రోడ్లకు పనులు ప్రారంభించాలి తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట మే 19 (తెలంగాణ పత్రిక): మాజీ శాసనసభ్యులు నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొరకై 40 కోట్ల టీయు ఎఫ్ఐడిసి నిధులు తెచ్చినారు..అందులో భాగంగా 1వ వార్డు అభివృద్ధి కొరకై 1 కోటి 80 లక్షల రూపాయలు నిధులను కేటాయించడం జరిగినది..టి యు ఎఫ్ డి ఐ సి ఓ పనుల్లో 2.50 లక్షలు తో బానోత్ సూక్య ఇంటి నుండి ఆడెపు లక్ష్మి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ కోసం మంజూరు చేయించడం జరిగింది.. ఆ ఒక్క సీసీ రోడ్డు పని చేసినారు దానికి ధన్యవాదాలు వ్యక్తం చేస్తూ..ఇంకా 1 కోటి 77.5 లక్షల రూపాయలు పనులు జరగాల్సి ఉంది..గత జనవరి నెలలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో..1వ వార్డు అభివృద్ధి కోసమై 1 కోటి 80 లక్షలు రూపాయలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కేటాయించారు..అట్టి పనులు వెంటనే ప్రారంభించాలని..చిన్న వర్షం పడిన 1వ వార్డు లోని మట్టి రోడ్లన్నీ బురద మాయమై నడవలేని పరిస్థితులు ఉన్నాయని కౌన్సిల్ సమావేశంలో ప్రస్తుత శాసనసభ్యులును కోరడం జరిగింది.. దానికి స్పందించి వెంటనే



పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చినారు..కౌన్సిల్ సమావేశం ముగిసి నేటికీ ఆరు నెలలు అవుతుంది ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు..కావున దయచేసి ఈ వర్షాకాలంలోపు అట్టి పనులు ప్రారంభించి 1వ వార్డు ప్రజల బాధను అర్థం చేసుకొని..బురదలో రోడ్ల నుంచి సిసి రోడ్లపై ప్రయాణం చేసే విధంగా చూడాలని కోరుతున్నాను..

## ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు

### మైనర్ బాలునికి ట్రాక్టర్ ఇచ్చి అతని మృతికి కారణమైన ఓనర్

నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక):పాలమాకుల గ్రామానికి చెందిన సంపంగి రాఘవేంద్ర (17) అనే బాలునికి ట్రాక్టర్ ఇచ్చి అతని మృతికి కారణమైన ట్రాక్టర్ యజమాని సుంచు బిక్షపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజగోపాలపేట ప్రొబేషనరీ ఎస్సై బి.సౌజన్య తెలిపారు. ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో గ్రామానికి చెందిన సంపంగి రాఘవేంద్ర ట్రాక్టర్ నెంబర్ టీఎస్36 టీ ఏ 2276 నెంబర్ ట్రాక్టర్ ను నడుపుతూ పాలమాకుల నుండి హుస్నాబాద్ వైపు వెళుతుండగా పాలమాకుల గ్రామంలోని రంజాన్ చికెన్ సెంటర్ ముందుగా ఎన్ హెచ్765 డీజీ రహదారిపై డివైడర్ ను బలంగా ఢీకొట్టిందన్నారు. ట్రాక్టర్ ను నడుపుతున్న డ్రైవర్ సంపంగి రాఘవేంద్ర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడ్డాడని చెప్పారు. అతనిపై నుండి అదే ట్రాక్టర్ వెళ్ళగా బలమైన రక్త గాయాలు అయ్యాయన్నారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరిశీలించి రాత్రి గం.7.58 ని.లకు మరణించాడని తెలిపారని చెప్పారు. డ్రైవర్ రాఘవేంద్ర మైనర్ అని తెలిసి కూడా ట్రాక్టర్ యజమాని సుంచు బిక్షపతి అతనికి బండి నడపడానికి ఇచ్చాడని డ్రైవర్ రాఘవేంద్ర తండ్రి సంపంగి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ప్రొఫెషనరీ ఎస్సై బి.సౌజన్య వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలిరెడ్డి మనమడు తాళ్ల గురువారెడ్డి - కృష్ణవేణి దంపతుల కుమారుడు శ్రీనివాస్ రెడ్డి వెడ్స్ గౌతమి వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. 2)సుజాతనగర్ నందు గుజ్జుల కృష్ణ-లక్ష్మి దంపతుల కుమార్తె సౌమ్య "వెడ్స్" బాలకృష్ణ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను, ఆశీర్వదించడం జరిగింది.

## మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

### - మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి




దుబ్బాక ప్రతినిధి, మే19(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు మండల స్థాయిలో, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నుంచి ఐదు రోజుల శిక్షణహొతరగతులు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.మాట్లాడుతూ జిల్లా స్థాయిలో శిక్షణ పొందినటువంటి రిసోర్స్ పర్సన్లతో మండల స్థాయిలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయునిలోని నైపుణ్యాలను పెంపొందించడానికి వినూత్నమైన రీతిలో బోధించడానికి సమాజా నికి మార్పుకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపయోగపడు తుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారులు సందర్శించే అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణ తరగతులు సమయానుకూలంగా క్రమశిక్షణగా నిర్వహించాలని రిసోర్స్ పర్సన్ లకు సూచించారు.

## మొగుళ్ళపల్లి మండలంలో తాగునీటి కోసం తండ్లాట

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19(తెలంగాణ పత్రిక): సర్పంచుల పదవీకాలం ముగిసి 16 నెలలు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను నిర్వహించకపోవడం..పంచాయతీ పాలన పగ్గాలను అధికారులకు అప్పజెప్పడం వలన కేంద్రం నుండి వచ్చే నిధులు పంచాయతీ పాలకవర్గం లేకపోవడంతో అట్టి నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పారిశుద్ధ్య పనులు ఎక్కడికి అక్కడే ఉండడంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి..ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిల్వలతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. అలాగే ప్రజలు తాగునీటి కోసం తండ్లాట పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో తాగునీటి సమస్య విపరీతంగా ఉండడంతో ప్రజలు అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత 16 నెలలుగా సర్పంచులు లేరు..అధికారులు పట్టించుకోరు..తాగునీటి సమస్యను తీర్చరంటూ ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని తాగునీటి సమస్యను తీర్చకపోతే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రజలు హెచ్చరించారు.

## నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర....



.జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19(తెలంగాణ పత్రిక):మొగుళ్ళపల్లి మండలం, పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు, గండ్ర వీరాభిమాని బోయిని స్వామి తమ్ముడు బోయినిరాములు - స్వరూప గార్ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .వారి వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, చెక్క శ్రీధర్ గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు జన్ని రాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం, సీనియర్ నాయకులు గుండారపు రాజు, బండి కుమార్ స్వామి, తిమ్మాపురం ఆనంద్, ఆకినపల్లి చిరంజీవి, మరియు గండ్ర అభిమానులు పాల్గొన్నారు

## ప్రవేశాలకు అవకాశం

గుండాల తెలంగాణ పత్రిక: గుండాల మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఒకేషనల్ గ్రూప్, అగ్రికల్చర్ క్రాఫ్ ప్రొడక్షన్ కోర్సు ప్రారంభించబడుతుందని ఈ గ్రూపు నందు40 ప్రవేశాలకు, ఆరవ తరగతి నందు 40 ప్రవేశాలకు అవకాశం కలదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సు కు, ఆరవ తరగతి ప్రవేశానికి అవకాశం కలదని మండలంలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రవేశాలకు కస్తూర్బా గాంధీ పాఠశాల నందు సంప్రదించాలని అన్నారు.



# నీలం సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయం..!



హుస్నాబాద్ ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,భారత మాజీ రాష్ట్రపతి దివంగత నీలం సంజీవరెడ్డి 122వ, జయంతి వేడుకలు కోహెడ మండల కేంద్రం లో ప్రముఖ సామాజిక కార్యకర్త, భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలం సంజీవ రెడ్డి భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా, లోక్‌సభ సభాపతి గా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త. వ్యతిరేకించి ఎలాంటి హంగు ఆర్భాటాలకి పోకుండా నిస్వార్థ సేవలు అందించిన ప్రజానాయకుడు నీలం సంజీవ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్, పి.మాధవి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయి, సత్యం నేత, రాజు, సంపత్, భూమయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పేరుతో డబ్బులు అడిగితే నమ్మవద్దు



దుబ్బాక ప్రతినిధి, మే19: (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపల్ వ్యాపారస్తులను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొవాలని తెలియని నెంబర్ల నుండి ఫోన్ లు వస్తె అలాంటి వదంతులు నమ్మవద్దని సోమవారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుండి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ కు డబ్బులు ఫోన్ పే, గూగుల్ పే చేయమని వస్తున్న సమాచారాన్ని నమ్మవద్దని అది సైబర్ నేరగాళ్లు డబ్బుల కోసమే తెలియని నంబర్ నుండి వ్యాపారస్తులకు ఫోన్ లు చేస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు ఎవరు అలాంటివి నమ్మకుండా ఫోన్ పే, గూగుల్ పే లలో డబ్బులను ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దన్నారు.రెన్యువల్ కొరకు వ్యాపారస్తులు నేరుగా డబ్బులు మున్సిపల్ కార్యాలయంలో మాత్రమే చెల్లించాలన్నారు. మోసపూరితమైన వాటిని నమ్మి మోసపోవద్దన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసినా మైనారిటీ నాయకులు



కుత్బుల్లాపూర్ /మే /19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించగా సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు అవిజే జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యుమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 19:మిర్యాలగూడ పట్టణంలోని గత కొన్ని సంవత్సరాలుగా చెట్లు, చెత్త తో పేరుకు పోయిన ప్రధాన డ్రైనేజ్ కాలువ జెసిబి లతో దగ్గర ఉండి శుభ్రం చేయించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో డ్రైనేజ్ నీరు ప్రవహించే ప్రధాన కాలువ కొన్ని సంవత్సరాలుగా చెట్లు చెత్త చెదారంతో పేరుకొని పోవడంతో పట్టణంలో కాలువలు డ్రైనేజ్ వ్యవస్థ మొత్తం పూడి పోయింది.గతంలో ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల రూపాల నిధులు డ్రైనేజ్ క్లీనింగ్ కోసమని ఖర్చు చేస్తున్నట్టు బడ్జెట్ లో ఉన్నా కూడా ఎక్కడి చెత్త అక్కడే ఉండటం చూసి ఆశ్చర్యం కలిగింది. లక్షల రూపాల నిధులు ఎటుపోయాయి అనేది అర్థం కావడం లేదు.మున్సిపల్ ధనాన్ని వృథా కాకుండా మున్సిపల్ జెసిబి లు మున్సిపల్ కార్మికులతో కాలువలను శుభ్రం చేయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కార్మికులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 22 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు


## - నిర్వహణలో జాగ్రత్తలు అవసరం -డీఐఈఓ రవీందర్ రెడ్డి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 19 (తెలంగాణ పత్రిక): ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవీందర్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ – నిబంధనల అంశంపై సోమవారం నాడు సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్లతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చిలో జరిగిన వార్షిక పరీక్షలు మొదటి, రెండో సంవత్సర విద్యార్థులకు రోజు విడిచి రోజు ఉండేవన్నారు. ప్రస్తుతం సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం పూట మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం పూట రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయన్నారు. ప్రస్తుతం ఎండాకాలం కనుక విద్యార్థులకు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసే వైద్య శిబిరాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఎక్కువగా అందు బాటులో ఉండేలా సంబంధిత వైద్య సిబ్బందికి సూచించాలన్నారు. ఈ సప్లిమెంటరీ పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష ఉంటుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకునేలా తగిన సూచనలు చేయాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం షిఫ్ట్ లో విద్యార్థులు రాసిన పరీక్షల జవాబు పత్రాలను పోలీసు స్టేషన్ లో భద్రపరిచే విషయం తెలిసినప్పటికీ, ఆ రెండు షిఫ్టుల జవాబు పత్రాలను కూడా పోలీస్ స్టేషన్ లో భద్రపరచాలని సూచించారు. సోమవారం నాడు శనివారం నాటి మధ్యాహ్నం షిఫ్ట్ జవాబు పత్రాలు, ఆదివారం నాటి రెండు షిఫ్టుల జవాబు పత్రాలు, సోమవారం నాటి ఉదయం పూట జవాబు పత్రాలతో కలిపి మొత్తం నాలుగు షిఫ్టుల జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపించాలని తెలిపారు. ఏ రోజుకు ఆ రోజు జవాబు పత్రాల పార్సిల్ బండిల్స్ ను జాగ్రత్తగా గమనించుకొని, పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో డి ఈ సి మెంబర్లు జ్యోతి, దేవయ్య మాట్లాడారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా, సరిపడినన్ని ప్రశ్నాపత్రాల కేటాయింపు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమానికి పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ హాజరైనారు.

# నేటి నుంచి గరుడ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

## - తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద విగ్రహం - 74 అడుగుల ఎత్తుతో ఏర్పాటు






నంగునూరు, మే 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, కొండపాక మండలం బందారం గ్రామాల శివారులో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి అతి పెద్దదైన 74 అడుగుల గరుడ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలను ఈనెల 20 తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చింత గట్టు ఆలయ ధర్మకర్తలు బెజుగామ భాగ్యమ్మ, వీర మల్లయ్య, బెజుగామ నర్మద, రవీంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన గణపతి పూజ, గ్రామ ప్రదక్షిణ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, నంది ముఖం, యాగశాల ప్రవేశం, కాలధవనం, అగ్ని ప్రతిష్ఠ, సమస్త మండల స్థాపన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 21వ తేదీన గణపతి పూజ స్థాపిత దేవత, షోడోపచార పూజ, ధాన్యాధివాసం, ఆవాహిత దేవతాహవనం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 22 తేదీన స్థాపిత దేవత పూజ గరున్యాస పూర్వక యంత్ర ప్రతిష్ఠ, గరుడ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ, బలి, పూర్ణాహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. చింతగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ ఆలయానికి 18 అడుగుల నాగదేవత క్షేత్ర పాలకురాలిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆలయం నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్క దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి..

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్/ మే /19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిద్దాం

## సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య



కొండపాక, మే 19,(తెలంగాణ పత్రిక):స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రైతంగ పోరాట యోధులు, కమ్యూనిస్టు ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో అంబేద్కర్ సర్కిల్లో సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుంచి అంటరానితనం, కుల వివక్ష, అసమాతలను సహించేవారు కాదన్నారు. కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పృహ కలిగిన మంచి నాయకులు అని అన్నారు. పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారన్నారు. వందల ఎకరాల భూములను పేదల ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలి బంగ్లాలు సంపాదించాలి ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అలాంటి వ్యక్తిని నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో మతోన్మాదము, కుల వ్యవస్థ ముందుకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని దాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత సుందరయ్య చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట సిపిఎం శాఖ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య, అమ్ముల పెద్ద పరశురాములు, సావిలి సుధాకర్, అమ్ముల నవీన్ కల్లాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి:జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మే 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం ప్రవేశ పెట్టిన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు అవగాహన కల్పించుకొని, సాగుచేస్తూ మంచి దిగుబడులు సాధించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం బీబీపేట్ మండలం యాడారం గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రైతులు వరి పంట కు బదులు ఆయిల్ పామ్ సాగుచేసి అధిక దిగుబడి తో పాటు అధిక సొమ్ము సంపాదించవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో లేబర్ ఖర్చు తక్కువ అని, డ్రిప్ ఇరిగేషన్ తో సాగుచేయవచ్చని, దిగుబడి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ కు ఒక ఎకరానికి 4200 సబ్సిడీ రూపంలో నాలుగు సంవత్సరాల అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. డ్రిప్పు కూడా వచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ రైతులకు 100%, చిన్న , సన్నకారు రైతులకు 90%, పెద్ద రైతులకు 80% సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుంది అని వివరించారు. అదేవిధంగా హిందుస్థాన్ యూనిలీవర్ మల్టీ నేషనల్ కంపెనీ నుండి విచ్చేసిన అధికారులు వరుణ్, విజయ రామస్వామి కచ్చితంగా మన జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించడానికి కసరత్తు చేస్తున్నామని, రైతులు సాగు చేసుకుని లాభాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, హిందూస్తాన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ : మే 19 (తెలంగాణ పత్రిక ):కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు , మరియు పట్టణ అధికారులు మరియు విద్యు త్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, మే, 19, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం దర్శనానికి పోటెత్తిన భక్తులు. భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం సుమారుగా 63 వేల 859 భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

## జొన్నల లోడుతో వస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 19 :-సిరికొండ మండలం లోని రాంపూర్ గ్రామంలో ముందస్తు సమాచారం మేరకు జొన్నల లోడుతో వస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. అందులో దాదాపు 310 క్వింటాళ్ల జొన్నలు ఉన్నాయని సమాచారం ఉంది. అవి గుంటూరు జిల్లా కావలి గ్రామం నుంచి సిరికొండ మార్కెట్ తీసుకోని వస్తున్నట్లు సమాచారం. అందడంతో పోలీస్ అప్రమత్తమై ఎస్సై వారి సిబ్బందితో వెళ్లి హఠాత్తుగా పట్టుకోవడం ఈ విషయంపై పోలీసులు పంచనామా చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## క్రిమిసంహారక మందు తాగి వివాహిత ఆత్మహత్య

వేలేరు మే 19 (తెలంగాణ పత్రిక): భర్త మందలించి కొట్టడంతో మనస్థాపానికి గురై గుర్తుతెలియని విషం తాగి వివాహిత మరణించిన సంఘటన సోమవారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కోమల భర్త కోటేషం తన భర్త టమాటా తోట దగ్గర పని చేస్తున్న క్రమంలో కోటేషం చెప్పున పని తన భార్య కోమల చేయడం లేదని తనకు ఇష్టం వచ్చిన పని చేస్తున్నదనే కోపంలో కోమలను టమాటా చేను దగ్గర కొట్టాడని మనస్థాపానికి గురైన కోమల దెబ్బలు తిన్న బాధలో గుర్తు తెలియని విషం మందు తాగిందని అది గుర్తించి కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తీసుకు వెళుతున్న క్రమంలో మార్గం మధ్యలోనే చనిపోయిందని మృతురాలి అక్క స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేలేరు ఎస్సై సురేష్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట మే 19 (తెలంగాణ పత్రిక) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం లోని రేకంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్హౌఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న రంపిసా అశ్వినీ, రంపిసా కళావతి లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.హౌ లబ్ధిదారుల ఖాతాలో బేస్మెంట్కు లక్ష, రూఫ్ లెవల్ బిల్లు మొత్తం 2 లక్షలు రూపాయలు జమచేయడం జరిగిందని, నిర్మాణం పూర్తి కాగానే మిగతా రూ 3 లక్షలు జమ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్, రవిచంద్ర రెడ్డి,ఎంపిడిఓ అరుంధతి ,ఇతర అధికారులు, పాల్గొన్నారు.



## మేము సైతం మీ సహాయకులుగా..!

# మా బ్రతుకులు మారుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్

### - స్ఫూర్తిని పొందాం.. సహాయం అందిస్తాం-ఆత్మీయ కలయికలో ఎమోషనల్ స్పీచ్ తో తల్లిదండ్రులు విద్యార్థులు



కల్లూరు మే 19 (తెలంగాణ పత్రిక):ఉండడం వేరు.. ఇవ్వడం వేరు. ఉన్నదాన్ని నలుగురికి పంచడం వేరు. మానవత్వంతో స్పందించి పంచిన సొమ్ము పదిమందికి ఉపయోగపడితే సహాయం పొందిన వారు మరో పదిమందికి ఉపయోగపడి స్ఫూర్తిదాయకంగా నిలబడితే అప్పుడే కదా..! సహాయం చేసిన వాళ్ళకి అసలైన సంతృప్తి. తాము చేసిన సహాయం వృధా కాలేదని ఆనందపడేది. ఇదేదో సినిమాలోని కథలా అనుకుంటే పొరపాటే. తాము లబ్ధి పొందామని, స్ఫూర్తి ఫౌండేషన్ మా జీవితాలను మారుస్తుందని,మా బ్రతుకులు మారితే మేము సైతం స్ఫూర్తి ఫౌండేషన్ సహాయకులుగా పనిచేస్తూ మా వంతు సహాయంగా మరో పదిమందికి ఉపయోగపడతామని మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ కలియక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీ వ్యాల్, బోర్డు మెంబర్ తేజస్విని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కడియాల శివప్రసాద్ పాల్గొన్న సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా లబ్ధి పొందిన తల్లిదండ్రులు, విద్యార్థులు ఎమోషనల్ స్పీచ్ తో చెప్పిన మాటలవి. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎవరైతే లబ్ధి పొందారో ప్రతి ఒక్కరూ సహాయ గుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఎదుటివారికి గౌరవాన్ని ఇస్తే తిరిగి అదే గౌరవం మనకు దక్కుతుందని అన్నారు. మన సంస్థ ద్వారా ఇప్పటికీ 35 మందికి 40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు.

14 మంది మెడిసిన్ విద్యార్థులకు, వెటర్నరీ ఇద్దరికీ, డెంటల్ ఒక్కరికి, హెూమియోపతి ఒకరికి, ఐఐటి 1, ఎన్ ఐ టి 1, ఆరుగురు బీటెక్ విద్యార్థులకు, నర్సింగ్ 5, ఫార్మసీ మూడు, పీజీ విద్యార్థిని కి అందించినట్లు తెలిపారు. లబ్ధి పొందిన విద్యార్థులు మేము నిరుపేద విద్యార్థికి విద్య పూర్తి చేసేంతవరకు చేయూతనందిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులకు హామీ ఇచ్చారు

. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ,ఎంపీ ఓ రంజిత్ సింగ్, ఈవో నందిసెట్టి నాగేశ్వరరావు, కొత్తగూడెం సింగరేణి ఉద్యోగిని వేము సులోచన, స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమీషనర్

# పదవులకు బీసీలు అనర్హులా..?

### - ఆరుగురు పదవుల్లో ఒక్కటి బీసీలకు ఇవ్వరా..ఇదెక్కడి సామాజిక న్యాయం - ప్రతి నామినేటెడ్ పోస్టుల్లో 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే - ఇప్పటికైనా సమాచార కమిషనర్ నియామకాల్లో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి - బీసీలను అవమానిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతాం - బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే 19:(తెలంగాణ పత్రిక) ఇటీవల నియమించిన రాష్ట్ర సమాచార కమిషనర్ నియామకాల్లో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీసీలకు ఒక్కటి కూడా అవకాశం కల్పించకుండా అగ్రకులాలకే సమాచార కమిషనర్ పదవులు కట్టబెట్టడాన్నీ తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణలో జరిగిన కులగణన లెక్కల ప్రకారం ప్రతి నామినేటెడ్ పోస్టులో 56% బీసీలకు వాటా కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి ఎవరి వాటా వారికి ఇస్తామని ఒకవైపు హామీలు గుప్పిస్తూ%ొ%ఇంకొక వైపు వాటిని అమలు చేయకపోవడం తగదన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ పదవుల భర్తీలో బీసీలను పక్కకు పెట్టడం ఇది రెండు కోట్ల మంది బీసీలను అవమానించడం అవుతుందన్నారు. సమాచార కమిషనర్ లకు కావలసిన అన్ని అర్హతలు బీసీలకు ఉన్నప్పటికీ నియమకాల్లో మాత్రం బీసీ కులమే అనర్హతగా మారిందా అంటూ ఆయన ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని



జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకుని ఖాళీగా ఉన్న మిగతా మూడు సమాచార కమిషనర్ పదవులను బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీ లకు కులగణన చేసి న్యాయం చేస్తామని పదేపదే చెబుతున్న దరిమిల బీసీలు ప్రభుత్వానికి అండగా ఉన్నారని, కానీ ప్రభుత్వం మాత్రం చీఫ్ సెక్రటరీ నుండి సమాచార కమిషనర్లు, నామినేటెడ్ పోస్టులు తదితర అన్నింటిని అగ్రకుల సామాజిక వర్గాలకు కట్టబెట్టడాన్ని బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారని, దీనిని అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలు విశ్వాసం పొందాలంటే జనాభా దామాషా ప్రకారం కానీ, లేదా కనీసం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసిన విధంగా 42 శాతం పదవులు ఇవ్వాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఉంధ్యమించక తప్పదని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి

# చెక్కుల పంపిణీ చేగుంటలో



మెదక్ జిల్లా చేగుంట మండల్ మే 19 (తెలంగాణ పత్రిక):పేదవారు సైతం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఐదు లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది ఇటీవల ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు, 11 మంది లబ్ధిదారులకు 6,56,000 అక్షరాల ఆరు లక్షల యాభై ఆరు వేల రూపాయల మంజూరు చేసిన చెక్కులను నేడు .దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి. సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి . పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐదు లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా పేదలకు ఒక వరం లాంటిదని ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని బిల్లులన్నీ జత చేసి దుబ్బాక నియోజకవర్గం లోని క్యాంప్ కార్యాలయంలో అందించాలని ఆయన సూచించారు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగల్ రావు, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ మహేష్ ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్. ఎస్టి. సెల్ ఫకీర్ నాయక్,, సోమ వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సాయి కుమార్ గౌడ్, సంద్రుగు శ్రీకాంత్ సీనియర్ నాయకులు పుర్ర ఆగం,జింక్క శ్రీనివాస్,వివిధ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలపై

# ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయండి!

### హుస్నాబాద్ ఏసీపీ ని కలిసి వినతి పత్రం అందించిన సిద్దిపేట జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

హుస్నాబాద్ ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ పట్టణంలో జోరుగా అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని వాటిపై పోలీసు మెగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఏసిపి సదానందం కలిసి వినతి పత్రం అందించారుహుస్నాబాద్ డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా పదవి బాధ్యతలు తీసుకున్న ఎస్ సదానందం కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం , హుస్నాబాద్ లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి శుక్రవారం మొబైల్ దొంగతనాలు, ఇళ్లల్లో ఎవరు లేని సమయంలో చోరీలు గతంలో జరిగాయి వారసంత లో గోవులను డాక్టర్,, పరీక్ష చేయకుండానే గోశాలకు తరలిస్తున్నటువంటి వ్యక్తులకు పట్ల చర్య తీసుకోవాలి , యువతకు విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగు జాగ్రత్త చర్య తీసుకోవాలని ఇసుక మాఫియా పై నిఘ ఏర్పాటు చేయాలని మరియు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఎక్కువ గా ఉన్నందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఒక కానిస్టేబుల్ ని యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సిద్దిపేట



జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకర చారి, తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, గౌరవ సలహాదారు లింగాల సాయన్న, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, జిల్లా లీగల్ అడ్వైజర్ ఇల్లెందుల తిరుపతి, జిల్లా కన్వీనర్ వరయోగుల వెంకటేశ్వరస్వామి, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడిపే సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోదూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సుందరయ్య

### అబ్బాయిపాలెం లో 40వ వర్ధంతి సభ



డోర్నకల్ మే 19(తెలంగాణ పత్రిక):స్వాతంత్ర సమరయోధుడు , గొప్ప పార్లమెంటు నేత, త్యాగశీలి ఆదర్శమూర్తి పీడత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని సిపిఐ (ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో సుందరయ్య 40వ వర్ధంతి సభ నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమిందారి కుటుంబంలో పుట్టిన సుందరయ్య అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం అనునిత్యం పనిచేశారని తెలిపారు. వందల ఎకరాల తన భూమిని పేదలకు పంచి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంతేగాక పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించి కుటుంబ నియంత్రణ చేసుకొని ఈ దేశ ప్రజలందరికీ సేవ చేశారని గొప్ప త్యాగమూర్తులన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి రూపకర్తగా ఉంటూ అనేక దళాలకు నాయకునిగా పనిచేశారని వివరించారు. ఉత్తమ పార్లమెంటు నేతగా సేవలందించి పేద ప్రజల సమస్యలను పార్లమెంటులో వినిపించారన్నారు. అలాంటి మహనీయుని త్యాగాన్ని మర్చిపోకుండా స్మరించుకోవాలని కోరారు. నేటి యువతరం సుందరయ్య ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా నాయకులు చిప్పరపల్లి ఉపేందర్, నందిపాటి వెంకన్న, జిన్నా లచ్చయ్య, జిన్న మాధవి, జినక సైదులు, ఎర్ర వెంకన్న, ఎడెల్లి శ్రీను, రామన్న, నాగేష్, దుర్గయ్య, తప్పట్ల ఎల్లయ్య, అనిల్, సిహెచ్ మల్లయ్య, జ్యోతి, మల్లికాంబ, గంగ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదు..!

# గత బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఓక్క ఇళ్ళు దక్కలేదు..!!

### - ఇందిరమ్మ ఇండ్ల వివరాలు వెంటనే వెల్లడించాలి

### -గడిపే మల్లేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.



హుస్నాబాద్ ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక) గత బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు రెండు పడకల ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇస్తామని 10ఎడ్లు కెసిఆర్ పరిపాలనలో అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు,స్థలాలు దక్కలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కుతాయని కళలు కన్న పేద ప్రలకే ఇందిరమ్మ పక్క ఇండ్లు దక్కలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. సోమవారం నాడు హుస్నాబాద్ మండలం పందిల్ల సిపిఐ గ్రామ శాఖ మహాసభలకు హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 ఏడ్ల క్రితం 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇందుర్తి శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి హయాంలో పేదలకు పక్క ఇండ్లు,ఇండ్ల స్థలాలు మంజూరు చేసారని అతర్వాత ఇండ్ల స్థలాలు పక్క ఇండ్లు మంజూరి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుపేదలకు నిరాశా మిగిల్చకుండా రాష్ట ప్రభుత్వం కృషి చేయాలని అందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే అందించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత ప్రభుత్వ అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలకు జవాబుదారీ తనంగా వ్యవహరించి ప్రభుత్వం మంజూరి చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీల్లో, పురపాలక సంఘం కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని గడిపె మల్లేశ్ కోరారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో ఏలాంటి అవకతవకలు లేకుండా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చూడాలని అర్హులైన పేద ప్రజలకు ఇండ్ల ఎంపికలో అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసత్తే లేదని గడిపె మల్లేశ్ అన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్ చారి సిపిఐ మండల నాయకులుఇంద్రాల మల్లయ్య,పొదిల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 23 తేదిన జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం

### - పాల్గొన్న జహీరాబాద్ ఎం పి సురేష్ శేట్కార్,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి మే 19( తెలంగాణ పత్రిక) :తేదీ 23 న జహీరాబాద్ నియోజకవర్గానికీ పలు అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభ సందర్భంగా పస్తాపూర్ గ్రామంలోని ఎస్ వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ గారు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా సభను ఉద్దేశించి సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ 23 వ తేదీన జరగబోయే ముఖ్యమంత్రి సభకు భారిగా జన సమీకరణ చేసి అభివృద్ధి కార్యక్రమాలను మరియు సభను విజయవంతం చెయ్యాలన్నారు ఈకార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టౌన్ %డ% మండలాల అధ్యక్షులు సిడిసి చైర్మన్ మాజీ యం.పి.పిలు మాజీ జెడ్పీటీసీలు మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ యం.పి.టి.సిలు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ లు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మే 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం నకు సంబంధించిన 41547 దరఖాస్తులను బ్యాంకులకు పరిశీలను పంపడం జరిగిందని, వాటిలో 15,515 దరఖాస్తులు బ్యాంకర్లు పరిశీలించినట్లు తెలిపారు. మిగతావి రెండు రోజుల్లో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు బ్యాంకుల నుండి సమాచారం త్వరగా తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, బి.సి.సంక్షేమ అధికారిణి స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, ఎల్.డి.ఏం. , తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఆర్జీలను తక్షణమే పరిష్కరించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (96) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ



వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట...

## - అన్ని హంగులతో కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్..- నెరవేరిన గౌడ కులస్తుల చిరుకాలకోరిక..

చిగురుమామిడి,మే19 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. అద్భుతంగా నిర్మించిన ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన ఏడు గుంటల పావు స్థలంలో 4సంవత్సరాల కాలంలో దాదాపు కోటి రూపాయలతో భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.106మంది సభ్యత్వం కలిగిన గౌడ సంఘం సభ్యులమంతా ఐకమత్యంతో భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.దశాబ్దాల కల నెరవేరిందని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు.ఎల్లమ్మ తల్లికి బోనాలు,పోచమ్మ తల్లికి బోనాలు,జోగు తిరుగుట తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్ర గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా



వెంకటరమణారెడ్డి,మాజీసర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ పెసరి జమున రాజేశం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సాంబారి కొమురయ్య,గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరి వెంకటేశం,బుర్ర తిరుపతి, నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్, పైడిపల్లి నరేష్ రంగు లక్ష్మయ్య మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్లకు సహాయం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తుంది

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,మే 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గరీబోళ్ల ప్రభుత్వం అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు సోమవారం నాగర్ కర్నూలు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి తోపాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పర్యటన రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరగిరి జల వికాస పథకం ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద గిరిజనుడికి పోడు భూమి అందించి సౌర విద్యుత్ ఏర్పాటుచేసి ఆ భూమికి సాగునీరు అందించి పంట పండించడానికి రైతు భరోసా పథకం ద్వారా పైసలందించి పండిన పంటకు గిట్టుబాటు ధర పెట్టీ ప్రభుత్వమే కొని వారిని ఆదుకోవడంకాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం పోడు భూముల పట్టాలి ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఉచిత సోలార్ పంపు సెట్లు అందించి వారిని ఆర్థికంగా బలపడేందుకు కృషి చేసే పథకమే.



ఇందిర సౌర గిరి జల వికాసం. పథకం ఈరోజు అట్టహాసంగా నాగర్ కర్నూలు జిల్లా .అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మచారం నుండి గిరిజనుల ఆదుకోవడానికి ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రారంభించారు

## నాలుగు తరాలతో కలిసి సరదాగా..

# ఆత్మీయ సమ్మేళనంలో వందేళ్ల బామ్మ



సుల్తానాబాద్, రూరల్, మే 19 : పైఫొటోలో చివరలో నిల్చున్న ఆమె పేరు ఎర్రం వెంకటమ్మ. చాలా చురుకుగా కనిపిస్తూ తన కొడుకులు, కూతుళ్లు, మనవళ్లతో కలిసి సరదా సమయాన్ని ఆస్వాదిస్తుంది. ఇంతకీ ఇందులో ప్రత్యేకత ఏముందంటారా..? పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ఐతరాశి పల్లి గ్రామానికి చెందిన ఎర్రం వెంకటమ్మ వయసు వంద సంవత్సరాలు ఉంటుంది. ఈ బామ్మ ఒకటి, రెండు, మూడు కాదు.. ఏకంగా నాలుగు తరాల వారసులతో కలిసి సందడి చేసి వార్తల్లో నిలిచింది.ఈ తరం యువత చిన్న చిన్న పనులకు అలసిపోతున్న తరుణంలో ఈ శతాధిక వృద్ధురాలు మాత్రం తన పనులను తానే చేసుకుంటూ ఆరోగ్యంగా జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. వెంకటమ్మ నాలుగో తరం మునిమనవలతో కలిసి సరదాగా కలిపి గడపడం చూసి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వెంకటమ్మ ఈ వయస్సులో కూడా ఎవరి సహాయం కోరకుండా తన పనులను తానే చేసుకుంటుండం విశేషం. వెంకటమ్మ సంతానం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వాళ్లందరూ ఆదివారం గ్రామానికి వచ్చారు.గ్రామ శివారులోని వ్యవసాయ పంట పొలాల వద్ద ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటమ్మ తన బిడ్డలతోపాటు కొడుకులు, మునిమనవలతో కలిసి సరదా గడిపింది. ఈ కార్యక్రమంలో కూతుర్లు సత్తమ్మ, భాగ్యమ్మ, విజయ, మనుమలు, మనమరాలు, దాసరి మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, అజయ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శశికాంత్ రెడ్డి ,హారిక, పద్మ ,రజిత, స్వప్నలతోపాటు తదితరులున్నారు.

## వర్షాకాలంలో విపత్తుల నుండి

# ప్రజలను అప్రమత్తం చేయాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మే 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వర్షాకాలంలో వచ్చే విపత్తులు, వరదలు వలన ప్రజలను అప్రమత్తం చేయడానికి ఎన్డిఆర్ఎఫ్ చే మాక్ డ్రిల్ లో సంబంధిత యంత్రాంగం పాల్గొనాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పోలీసు, రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత అనుభవాలు, సంఘటనల ఆధారంగా జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించడం, అప్రమత్తం చేయడం వంటి కార్యక్రమాలను ప్రత్యక్షంగా మాక్ డ్రిల్ ద్వారా మంగళవారం స్థానిక పట్టణంలోని జీ.ఆర్.కాలనీ, జీవధాన్ ప్రాంతాలలో ఎన్.డి.ఆర్.ఎఫ్. వారిచే నిర్వహించే కార్యక్రమానికి సంబంధిత అధికారులు పాల్గొనాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు, వరదలు సంభవించినపుడు ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. రేపు జరిగే మాక్ డ్రిల్ లో పాల్గొనాలని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ రవిశంకర్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ లు రాజేందర్, శ్రీహరి, మహేష్, పలు శాఖల అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600/- చెల్లించాలి

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు,కల్లెపు అడివయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 19 (తెలంగాణ పత్రిక) ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600/- దినసరి కూలీ చెల్లించాలని అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు..సోమవారం నాడు ఆలేరు మండలం కొలనుపాక లో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడానికి ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రతినిధి బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం లో అన్నీ అవకతవకలేననే విషయం బయటపడిందని అన్నారు.ఉపాధి కూలీలకు కనీసం ఎండ దెబ్బ నుండి ఉపశమనం పొందడానికి నీడ కొరకు టెంట్లు,నీరసం వచ్చినపుడు మజ్జిగ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,మెడికల్ కిట్టు లాంటివి ఏవీ లేకుండా పనిని చేపించడం దారుణం అని అన్నారు. కేంద్ర మోడీ బీ జే పీ ప్రభుత్వం ఏటా బడ్జెట్ లో ఉపాధి పథకానికి నిధులు కేటాయించకుండా ఆ పథకాన్ని బలహీనపర్చడానికి భవిషత్ లో రద్దు చేయడానికి పూనుకుంటుందని ఉపాధి కూలీలు మోడీ కుట్రలను బట్టబయలు చేయాలని కోరారు. రాబోయే



కాలంలో ఉపాధి కూలీలకు సంవత్సరంలో రెండు వందల రోజులు పనిని కల్పించడం,సౌకర్యాలు మెరుగుపరచడం,అవినీతి,అక్రమాలు లేకుండా సాఫీగా ఉపాధి హామీ పథకం ను కొనసాగించేలా ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఉద్యమం ను నిర్మించుటకు ఉపాధి కూలీలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్,పైసా రాందాసు,ఎం. ప్రవీణ్,ఎం. మదు,మహేష్, యెర్రం బెల్లి ఐలయ్య పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, షీటీమ్, 100 డయల్ పై అవగాహన కార్యక్రమం





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 19) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో ఈ రోజు మీకోసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం కు వేములవాడ రూరల్ సిఐ, హాజరు అయినారు ఇట్టి ప్రోగ్రాంలో సైబర్ క్రైమ్స్ గురించి షీ టీమ్స్ గురించి అత్యవసర సమయంలో 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.





# రోడ్లపై ధాన్యం ఎండబెట్టిన రైతులకు నోటీసులు అందజేత..



వీణవంక ప్రతినిధి, మే19( తెలంగాణ పత్రిక):వీణవంక మండలంలోని గ్రామాల్లో ప్రధాన రహదారులపై ధాన్యం, విత్తనాలను ఎండబెట్టిన ఘటనలపై అధికారులు స్పందించారు. వెంటనే గ్రామాలను సందర్శించిన వారు, సంఘటన చోటు చేసుకున్న ప్రాంతాల్లో రైతులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా రవాణాకు అడ్డంగా మారుతున్న రహదారులపై ధాన్యాన్ని ఎండబెట్టడం నిషిద్ధమని స్పష్టం చేస్తూ, 24 గంటల్లోపు తీసివేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత రైతులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మాజీ గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను కూడా ఈ విషయంపై సమాచారం ఇచ్చి, గ్రామాల్లో మైక్ అనౌన్స్మెంట్స్ ద్వారా ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నోటీసుల ప్రతులను తహసీల్దార్ , మండల అభివృద్ధి అధికారి లకు కూడా పంపించారు.

# నేతాజీ వాకర్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక


మణుగూరు,మే19 తెలంగాణ పత్రిక:నేతాజీ వాకర్స్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా సామ శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి రామ్మూర్తి, కోశాధికారిగా వడ్డానం రమేష్, వైస్ ప్రసిడెంట్ గా జొన్నలగడ్డ వెంకటేశ్వర్ రావు,మాలోత్ భద్రు,సహాయ కార్యాదర్శులు గా కాంపాటి ప్రసాద్, గోల్డుషాప్ శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా దొబ్బల శేషగిరి, దేశబోయిన తిరుపతి రావులు, కార్యవర్గ సభ్యులు గా వాగబోయిన నాగేశ్వర్ రావు, రెడ్డెమ్ శంకర్ రెడ్డి, బాంబే వెంకటేశ్వర్ రావు, వంగా సంతోష్, కూరం రవి, భూక్యా హతిరామ్ లను ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా ఎన్ విజయభాస్కర్ రెడ్డి, పుచ్చకాయల శంకర్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కటకం సతీష్ నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ కమిటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సుభాష్ చంద్రబోస్ క్రీడ మైదానం అభివృద్ధి ముఖ్య ధ్యేయంగా ఈ కమిటీని ఎన్నుకున్నామని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని మణుగూరు ఏరియా స్టోర్ గ్రౌండ్ కి సుభాష్



చంద్రబోస్ క్రీడా మైదానం అని నామకరణం చేసి గ్రౌండ్ అభివృద్ధి చేసి రాబోయే తరాలకు అన్ని వసతులతో కూడిన క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. మణుగూరు పినపాక అశ్వాపురం మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, సంతోష్, రవీందర్ నాయక్, కనుకు రమేష్, కంపాటి రాజేంద్రప్రసాద్, కరిమెళ్ళ శ్రీనివాసరావు, రమేష్, రవి, వినీల్, భద్ర నాయక్, బిఎస్ఎన్ఎల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## -ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు --మాల్ లో చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ



యాచారం మే 19 (తెలంగాణ పత్రిక): -పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు హెచ్చరించారు.సోమవారం మాల్ లో ఉన్నటువంటి చెక్ పోస్టు ఏర్పాట్లను సిఐ నందీశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాల్ లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.24ఐ7 నిరంతర పర్యవేక్షణలో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసులు షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారన్నారు.పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేకంగా చెక్ పోస్టు ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా,గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని,చట్ట విరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు.పశువులను రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు

### హుజుర్నగర్ సీఐ చరమంద రాజు

గరిడేపల్లి: మే 19 (తెలంగాణ పత్రిక) :రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజుర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన



తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు